జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | ఆదివారం 1 నవంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :287 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

భారత వ్యతిరేక శక్తుల కుట్ర!

- దేశ విభజనకు ప్రయత్నాలు..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- సోషల్ మీడియాలో అబద్ధాలు, వదంతులతో అస్థిరత సృష్టించే యత్నం
- భారతీయుల ఐక్యతే దేశానికి రక్షణ కవచం
- సర్దార్ పటేల్ 151వ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ వ్యాఖ్యలు

పోలింగ్‌కు సర్వం సిద్ధం!

- ప్రశాంత వాతావరణంలో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి!
- 13 కార్పొరేషన్లు.. 87 మున్సిపాలిటీల్లో రేపు ఎన్నికలు
- 75 వేల మంది సిబ్బందితో పోలింగ్ నిర్వహణ
- సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్ఠ బందోబస్తు
- సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్‌తో పర్యవేక్షణ
- ఎన్నికల సిబ్బందికి పెరిగిన పారితోషికం

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 13 కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీల్లో పోలింగ్ జరగనుంది. ఇప్పటికే కార్పొరేషన్లలో 118 మంది కార్పొరేటర్లు, మున్సిపాలిటీల్లో 756 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పునేఠా వివరించారు. మిగిలిన స్థానాలకు ఓటింగ్ నిర్వహించేందుకు సుమారు 75 వేల మంది సిబ్బందిని విధుల్లో నియమించినట్లు చెప్పారు. ప్రతి ఓటరూ ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా తమ ఓటు - మిగతా3లో

బాధిత విద్యార్థినికి అండగా సీఎం చంద్రబాబు!

- రాప్తాడు ఘటనపై తల్లి కి ఫోన్.. అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా
- బాధితురాలి తల్లితో మాట్లాడిన ముఖ్యమంత్రి
- నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని హామీ
- వైద్య చికిత్సపై ఎమ్మెల్యే పరిటాల సునీతతో ఆరా
- మరో విద్యార్థినికీ మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

అనంతపురం/అమరావతి

రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన దాడి ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. తీవ్రంగా గాయపడిన విద్యార్థిని తల్లితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా - మిగతా3లో

దిల్లీ మార్చ్‌కు రాహుల్ పిలుపు!

- అనుమతి లేదన్న పోలీసులు.. దేశ రాజధానిలో రాజకీయ వేడి
- నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో ఇండీ కూటమి భారీ ర్యాలీ
- మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నిరసన
- ట్రాఫిక్ ఆంక్షలు.. భారీ భద్రతా ఏర్పాట్లు

సీఈసీపై ఇండీ కూటమి బహిరంగ అభిశంసన!

- జ్ఞానేశ్ కుమార్‌పై ఖర్గే తీవ్ర ఆరోపణలు
- ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్..
- 2023 నియామకాల చట్టాన్ని రద్దు చేయాలని తీర్మానం
- బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించాలని పట్టుబాటు

దిల్లీలో మాక్ పార్లమెంట్

జగన్ అక్రమాస్తుల కేసుల్లో కదలిక!

- 14 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిశ్చార్జి పిటిషన్లపై వేగం పెంచిన సీబీఐ కోర్టు
- భారతీ సిమెంట్స్ కేసులో వాదనలు ప్రారంభం
- ఆరు ఛార్జిషీట్లలో 45 పిటిషన్లపై విచారణ పూర్తి
- సీబీఐ, ఈడీ కేసుల్లో 141 డిశ్చార్జి పిటిషన్లు
- మరో 9 ఈడీ ఛార్జిషీట్లు పెండింగ్‌లోనే

హైదరాబాద్

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల్లో విచారణ ప్రక్రియ మళ్లీ వేగం పుంజుకుంటోంది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిశ్చార్జి పిటిషన్లపై సీబీఐ కోర్టు వరుసగా విచారణ చేపడుతోంది. తాజాగా భారతీ సిమెంట్స్ కేసులో దాఖలైన డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు ప్రారంభించింది. ఇప్పటివరకు ఆరు ఛార్జిషీట్లకు సంబంధించి 45 డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు పూర్తయ్యాయి. సీబీఐ, ఈడీ దాఖలు చేసిన మొత్తం - మిగతా3లో

మరో తుపాను ముప్పు..

అప్రమత్తంగా ఉండాలి!

- నవంబర్ 2 నుంచి 4 వరకు దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు
- వాయుగుండం తుపానుగా బలపడే అవకాశం
- ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం ఆదేశం
- మొబైల్ నెట్‌వర్క్ నిలిచిపోకుండా జనరేటర్లు ఏర్పాటు
- కొబ్బరి, అరటి రైతులకు పంట నష్టపరిహారం
- అర్నబ్ తుపాను పునరుద్ధరణ పనులపైనా సమీక్ష

అమరావతి

రాష్ట్రానికి మరో తుపాను ముప్పు పొంచి ఉండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఆదివారం నాటికి తుపానుగా బలపడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు వివరించారు. దీని ప్రభావంతో నవంబర్ 2, 3, 4 తేదీల్లో దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని - మిగతా3లో



బంగాళాఖాతంలో కొత్త వాయుగుండం

- ఇస్రో శాటిలైట్ కెమెరాకు చిక్కిన దృశ్యాలు
- బంగాళాఖాతంలో ఏర్పడిన కొత్త వాతావరణ వ్యవస్థ
- ఇస్రోకు చెందిన ఇన్ శాట్-3డీఎస్ శాటిలైట్ ద్వారా గుర్తింపు
- ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతున్న అల్పపీడనం
- ఏపీ తీరంలో అతి భారీ వర్షాలు, ఈదురుగాలులకు అవకాశం

అఖండ భారత రూపశిల్పికి ఘన నివాళి!

- జాతి ఉక్కుమనిషి పటేల్‌కు ప్రధాని, రాష్ట్రపతి వందనం
- స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద మోదీ పుష్పాంజలి
- ఆధునిక భారత నిర్మాణంలో పటేల్ పాత్ర చారిత్రాత్మకం: ముర్ము
- దేశ ఐక్యతకు ఆయన ఆశయాలే మార్గదర్శకం: అమిత్ షా

ఇంధన సరఫరాలో ఆంక్షలు.. అడ్డంకులు వద్దు!

- జీ20 వేదికగా భారత్ గళం.. జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- చమురు రవాణా మార్గాలకు ఆటంకాలు సృష్టించొద్దు
- సైనిక చర్యలతో సమస్యలు పరిష్కారం కావు..
- దౌత్యానికే ప్రాధాన్యం
- ఎల్‌పీజీ సరఫరాలో స్థిరత్వం తప్పనిసరి

నంద్యాల లో ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం.. ఊపందుకున్న బెట్టింగులు

నంద్యాల:అక్టోబర్=31 ప్రజాజ్యోతి అసెంబ్లీ గాని మున్సిపాలిటీ గాని గ్రామపంచాయతీ ఎన్నికలు ఏవైనా సరే బెట్టింగు దారులకు ఎన్నిక లు ఒక ఆదాయ వనరు... నంద్యాల లోని 13 మరియు 15 ,28, వార్డుల ఫలితాలపై బెట్టింగు వ్యాపారులు జోరుగా బెట్టింగు నిర్వహిస్తున్నారు.. 35 వ వార్డు వైఎస్ఆర్సిపి అభ్యర్థి కృష్ణమోహన్ ను ఎలాగైనా ఓడించాలని తెలుగుదేశం అభ్యర్థి ఏవి సుబ్బారెడ్డి ముఖ్య అనుచరుడు బాబుల్లా తీవ్ర ప్రయత్నం చేస్తున్నాడు.. ఏవి సుబ్బారెడ్డి కూడా ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని తన అనుచరుని ఎలాగైనా గెలిపించాలని పట్టుదలతో ఉన్నట్టు తెలిసింది.. కృష్ణ మోహన్ సోదరుడు స్వర్గీయ చంద్రమోహన్ మరో సోదరు డు స్వర్గీయ రాజశేఖర్ సతీమణి అలాగే కృష్ణమోహన్ సతీమణి కృష్ణమోహన్ ఇలా వరుసగా కౌన్సిలర్ గా గెలుస్తూ వచ్చారు.. కృష్ణమోహన్ పై శిల్ప కుటుంబానికి సదాభిప్రాయం లేదు.. ఎందుకంటే వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు జగన్ కు రఘురామకృష్ణరాజు ఏ విధంగా వ్యతిరేకంగా ఉన్నాడో కృష్ణ మోహన్ శిల్పా రవి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అంతే అసంతృప్తితో ఉన్నాడు... మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి తనకు వస్తుందని భావించి ఎంతో ఆశ పెట్టుకున్న క్రిష్టమోహన్కు నిరాశ ఎదురుకోవడం అప్పటి పరిస్థితులలో పాంశావళికి అవకాశం ఇవ్వడంజరిగింది.. వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకుడు సాయినాథ్ రెడ్డి కి అత్యంత సన్నిహితంగా కృష్ణమోహన్ ఉండడం వలన సాయి నాథ్ రెడ్డి కోసం కృష్ణమోహన్ పట్ల శిల్పా రవి మరియు శిల్పా మోహన్ రెడ్డి ఒక విధమైన అభిప్రాయాన్ని ఏర్పరచుకున్నారు.. అయితే ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నిక రోజున ఏ వి సుబ్బారెడ్డి 35 వార్డులోనే తిష్ట వేసి తన అనుచరుడైన బాబుల్ల ను గెలిపించుకోవాలని ప్రణాళికలు రూపొందించారు.. కృష్ణమోహన్ గెలుపు కోసం సాయినాథ్ రెడ్డి కూడా ప్రణాళికలు చేసుకున్న భూమా నాగిరెడ్డి మరియు ఏవి సుబ్బారెడ్డిలు ఇద్దరు గతంలో ఒక కేసు విషయంలో సాయి నాథ్ రెడ్డికి ఏ నాయకుడు చేయని సహాయం చేయడం వల్ల వారిద్దరి పట్ల సాయినాథ్ రెడ్డికి ఎంతో అభిమానము గౌరవము ఇప్పటికీ ఉన్నాయి ఆ గౌరవంతో అభిమానంతో ఏవి సుబ్బారెడ్డి కి ఎదురుగా సాయినాథ్ రెడ్డి పోయే పరిస్థితి ఉండకపోవచ్చు.. కృష్ణమోహన్ కౌన్సిలర్ గా ప్రజల మధ్య తిరుగుతూ ప్రజల కోసం కష్ట పడే వ్యక్తిగా పేరు ఉన్నప్పటికీ కొన్ని సందర్భాలలో తన నోటి దూలతో అభాసు పాలవుతున్నా డు.. ఈ ఎన్నికలలో ఏకగ్రీవా లు ఉండే ప్రసక్తి లేదని పోటీకి

సై అన్న శిల్పా రవి 2021 ఎన్నికలలో ఏకగ్రీవాలను ఎంతగా నో ప్రోత్సహించిన సంగతి అందరికీ తెలిసిందే.. నంద్యాల జిల్లాలో ఒక్కఏకగ్రీవాలు జరగకుండా పోటీలో ఉన్న నియోజక వర్గం గానంద్యాల ఉందని వైఎస్ఆర్సిపి అధినేత జగన్ దృష్టిలో నిలవాలని శిల్పా రవి ప్రయత్నిస్తున్నాడు.. గెలిస్తే తన నాయకత్వం పై నమ్మకం ఉందని ప్రజలు ఇప్పటికీ శిల్పా కుటుంబ వైపు ఉన్నారని చెప్పేందుకు ఒక ప్రయత్నం.. ఓడితే అన్ని నియోజకవర్గాలు జరిగినట్టుగానే నంద్యాలలో కూడా జరిగిందని చెప్పుకునే అవకాశం ఉంటుంది... ఏది ఏమైనా ఈ ఎన్నికలలో అత్యధిక మొత్తంలో ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసిన వార్డు లుగా 13-15 నిలుస్తున్నాయి... భవిష్యత్తులో ఖండేశ్యాంసుందర్లాల్ పై పోటీ చేయాలి అంటే అక్షరాల కోటి రూపాయలు జోబులో పెట్టుకుని ఎన్నికల లో దిగాలిఅనే విధంగా అవార్డును ఎక్కడికో తీసుకెళ్లిపోయారు... ఓటర్లు ఎంతో తెలివి గలవారు ప్రస్తుత వైఎస్ఆర్సిపి అభ్యర్థులకు ఓటు వేస్తే ఆ అభ్యర్థి గెలిచిన లాభం లేదని ఇంకా మూడు సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ఈ మూడు సంవత్సరాలు వైఎస్ ఆర్సిపి అభ్యర్థులు గెలిచి ప్రజలకు మేలు చేసే అవకాశం ఉండదని కూటమి అభ్యర్థులను గెలిపిస్తే తమ వార్డు తో పాటు తమకు కావలసిన పనులు చేయించుకోవచ్చని అనే ఆలోచన చేస్తున్నారు.. టిడిపికే ఓటు వేస్తారా చలం బాబు. నంద్యాల

బనగానపల్లె నియోజకవర్గం లోని అవుకు మండలం ఉప్పలపాడు గ్రామంలో చల్లా కుటుంబ సభ్యులతో వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి గారి ఆత్మీయ భేటీ

నంద్యాల: బనగానపల్లె:అక్టోబర్=31 ప్రజాజ్యోతి బనగానపల్లె లోని అవుకు మండలంలో వైఎస్సార్సీపీ నాయకులు చల్లా సూర్యప్రకాశ్ రెడ్డి గారిని,చల్లా ప్రభాకర్ రెడ్డి గారిని ఆత్మీయంగా పలకరించి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న కాటసాని ఓబుల్ రెడ్డి అక్రమ కేసుల నేపథ్యంలో జైలుకు వెళ్లి తిరిగి వచ్చిన చల్లా విక్రాంత్ రెడ్డి గారిని ప్రత్యేకంగా కలిసి పరామర్శించిన కాటసాని ఓబుల్ రెడ్డి చల్లా విక్రాంత్ రెడ్డి కి అన్నివిధాల అండగా ఉంటా అక్రమ కేసులకు పాల్పడుతున్న కూటమి నాయకులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు ఈకార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, మమ్మద, అఖిల్, ఫిరోజ్, రాజుయాదవ్,నర్సిరెడ్డి, కొట్టాల మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది,తహసీల్దార్ కుశరాజు.

ఆలమూరు అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):అర్నబ్ తుఫాన్ ప్రభావంతో ఆలమూరు మండలం పెదపళ్ల గ్రామంలో కూలిపోయిన, దెబ్బతిన్న ఇళ్లను ఆలమూరు తహసీల్దార్ కందుల కుశరాజు శనివారం పరిశీలించారు. తుఫాన్ కారణంగా ఇళ్లు దెబ్బతిని ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బాధితులు ఎవరూ అధైర్యపడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తుఫాన్ కారణంగా కూలిపోయిన, దెబ్బతిన్న ఇళ్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం మంజూరైన అనంతరం బాధితులకు అందజేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అలాగే ఇళ్లు పూర్తిగా కూలిపోయి నిరాశ్రయులైన నిరుపేద బాధితుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వారికి పక్కా ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీఆర్వో ఉదయ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థి

నంద్యాల:అక్టోబర్=31 ప్రజాజ్యోతి బనగానపల్లె :నంద్యాల జిల్లా: ఎపి . మోడల్ స్కూల్, రవ్వలకొండకు చెందిన కె. శ్రీనివాస కార్తీక్ కర్నూలు--నంద్యాల జిల్లాల యస్ జి ఎఫ్ ఐఎంపిక పోటీలలో కరాటే (కుమిటే) అండర్-17, -70 కేజీల విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.నవంబర్ 21 నుంచి 23 వరకు పార్వతీ పురం మన్యం జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో కార్తీక్ పాల్గొననున్నాడు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సి పాల్ శ్రీమతి సి.హెచ్. రామలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ షేక్ సిరాజున్ మరియు జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు విద్యార్థిని అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

బేతంచెర్ల మున్సిపల్ ఎన్నికలపై నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి సమాలోచనలు.

నంద్యాల:అక్టోబర్=31 ప్రజాజ్యోతి నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్య ర్థి లోకేష్ గౌడ్ నివాసానికి శనివారం నంద్యాల పార్లమెం ట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి వెళ్లి సమాలోచన చేశారు. అనంతరం పలువురు ముఖ్య నాయకుల ఇళ్లకు వెళ్లి వారితో సమావేశమై రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై, పోలింగ్ మేనేజ్ మెంట్, పోలింగ్ బూతుల వద్ద తీసుకోవాల్చిన వాటిపై నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రెడ్డి చర్చించారు.

ఆంధ్రా శబరిమలై ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసరావు గురుస్వామి 60వ జన్మదిన వేడుకలు

శంఖవరం, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి న్యూస్): ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శంఖవరం మండలం సిద్దివారిపాలెంలోని ఆంధ్రా శబరిమలై క్షేత్రంలో ట్రస్ట్ చైర్మన్ భూపతి కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి 60వ జన్మదిన వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. శ్రీనివాసరావు గురుస్వామి పై తమకున్న అపారమైన అభిమానాన్ని చాటుకుంటూ 60 మంది మహిళలు తమ సోదరభావానికి ప్రతీకగా ఆయనకు రాఖీలు కట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అపురూపమైన ఆత్మీయ వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో కొలువైన అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆంధ్రా శబరిమలై ప్రాంగణంలో భారీ అన్నసమారాధన ఏర్పాటు చేసి భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ సందర్భంగా వేడుకలకు విచ్చేసిన మహిళలకు శ్రీనివాసరావు గురుస్వామి స్వయంగా పసుపు, కుంకుమతో పాటు వస్త్రాలను అందజేసి వారి అభిమానానికి

కృతజ్ఞతలు తెలిపారు.ఆధ్యాత్మిక సేవలకు, భక్తుల ఆత్మీయతకు వేదికగా నిలిచిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. 60వ వసంతంలోకి అడుగుపెట్టిన శ్రీనివాసరావు గురుస్వామికి పలువురు భక్తులు, శిష్యులు, అభిమానులు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో పాటు మరిన్ని సంవత్సరాలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

స్థానిక సంస్థల ఎన్నికల ఖర్చుల నిర్వహణపై ఎండీఓ ఏ. రాజు అధ్యక్షతన అభ్యర్థులకు అవగాహన సదస్సు

ఆలమూరు అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):ఆలమూరు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు ఎన్నికల వ్యయ నిర్వహణపై అవగాహన కల్పించేందుకు ఆలమూరు మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి (ఎండీఓ) ఏ. రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు (ఎక్స్పెండిచర్ అబ్జర్వర్) ఆర్. నాగేశ్వరరావు పాల్గొని అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల నిర్వహణ, వివరాల నమోదు, సమర్పణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి తన ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఖర్చులు ఎన్నికల కమిషనర్ ఇచ్చిన నిబంధనలకు లోబడి ఖర్చుల వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. అభ్యర్థి స్వయంగా చేసిన ఖర్చులతో పాటు, అభ్యర్థి తరఫున ప్రతినిధులు చేసిన ప్రతి ఖర్చులకు సంబంధించిన వివరాలను కూడా తప్పనిసరిగా లెక్కల్లో చూపించాలని తెలిపారు.అభ్యర్థులు లేదా వారి తరఫున

నియమితులైన ప్రతినిధులు ఎన్నికల వ్యయానికి సంబంధించిన పూర్తి వివరాలను ఎక్స్పెండిచర్ పరిశీలకులకు ఎప్పటికప్పుడు అందజేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల ఖర్చుల విషయంలో నిబంధనలు పాటిస్తూ, వ్యయ వివరాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఈ అవగాహన సదస్సులో ఆలమూరు మండల పరిధిలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

ఏపీలో నేడే మున్సిపల్ ఎన్నికల పోలింగ్

నంద్యాల అక్టోబర్=31 ప్రజాజ్యోతి 13 కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీల్లో పోలింగ్ శనివారం పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ బాక్సుల పంపిణీ రేపు ఉ.7 నుంచి సా.5 గంటల వరకు పోలింగ్ మున్సిపల్ ఎన్నికలకు 36,351 మంది పోలీసులతో భద్రత 4,372 పోలింగ్ స్టేషన్ల పరిధిలో బందోబస్తు 671 అత్యంత సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా 1,233 సమస్యాత్మక కేంద్రాల్లో పోలీసుల మోహరింపు డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిరంతర పోలీస్ నిఘా ఎన్నికల పర్యవేక్షణకు 1,543 రూట్ మొబైల్ బృందాలు 111 స్ట్రాంగ్ రూమ్‌ల దగ్గర 4,655 మంది పోలీసులు ఎన్నికల సంబంధిత కేసుల్లో 107 మంది అరెస్ట్ నవంబర్ 2న అవసరమైన చోట రీపోలింగ్

నవంబర్ 3న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు

అరవీడులో మార్మోగిన ఎన్నికల ప్రచార సందడి... ప్రజలను కలిసిన సుగవాసి -- మండిపల్లి! ??

మందపాటి రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతాలు... పూలదండలు, మంగళహారతుల తో మహిళల ఆత్మీయ పలకరింపులు! అరవీడు గ్రామం । గాలివీడు మండలం-ప్రజాజ్యోతి. గ్రామ వీధుల్లో సందడి... నాయకుల పర్యటన... స్థానిక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కూటమి నేతలు! తెలుగుదేశం, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో సుగవాసి ప్రసాద్ బాబు గారు, మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గారు మందపాటి

రవీంద్రబాబు గారి ఆధ్వర్యంలో అరవీడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ప్రాంతంలో ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు కోరారు. మహిళలు పూలదండలు, మంగళహారతులతో ఆత్మీయ స్వాగతం పలికారు. నవంబర్ 05న జరిగే ఎన్నికల్లో గాలివీడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు గారికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అరవీడు ప్రజల ఆత్మీయత... నాయకులు, కార్యకర్తల కలయిక... ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలియచేసారు.

మరో తుపాను ముప్పు.. అప్రమత్తంగా ఉండాలి!

-మొదటిపేజీ తరువాయి

సీఎం సూచించారు.

అమరావతిలోని సచివాలయంలో రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రం నుంచి శనివారం చంద్రబాబు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, రాబోయే తుపాను ప్రభావం, ఇటీవల అర్నబ్ తుపాను కారణంగా జరిగిన నష్టం, చేపడుతున్న పునరుద్ధరణ పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కదలికలను ఉపగ్రహ చిత్రాలు, డాప్లర్ రాడార్ల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఆరు గంటలకోసారి దాని గమనాన్ని అంచనా వేస్తూ, పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ముందుగానే హెచ్చరికలు జారీ చేసి, అవసరమైన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.

నెట్‌వర్క్ నిలిచిపోకుండా జనరేటర్లు..

తుపాను సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినా మొబైల్ నెట్‌వర్క్ సేవలు కొనసాగాలని సీఎం సూచించారు. ఇందుకోసం అన్ని మండల కేంద్రాల్లో డీజిల్ జనరేటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీఎస్ఎన్ఎల్‌కు చెందిన 4,500 టవర్లతో పాటు ఇతర

టెలికాం నెట్‌వర్క్‌లకు కూడా నిరంతర విద్యుత్ అందించేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అత్యవసర సమయంలో సమాచార వ్యవస్థలు పనిచేయడం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

కొబ్బరి రైతులకు పరిహారం..

ఇటీవల అర్నబ్ తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించే అంశంపైనా చంద్రబాబు సమీక్షించారు. కొబ్బరి పంట దెబ్బతిన్న 1,293 హెక్టార్లకు హెక్టారుకు రూ.54 వేల చొప్పున పరిహారం అందించాలని ఆదేశించారు. నేలకొరిగిన, చెట్ల తలలు దెబ్బతిన్న ఒక్కో కొబ్బరి చెట్టుకు రూ.1,500 చొప్పున పరిహారం చెల్లించాలని సూచించారు. రాష్ట్రంలో సుమారు 1.95 లక్షల కొబ్బరి చెట్లు దెబ్బతిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

అరటి రైతులకూ ఆర్థిక సాయం..

తుపాను ప్రభావంతో సుమారు 15 వేల హెక్టార్లలో అరటి పంట దెబ్బతిన్నట్లు అధికారులు వెల్లడించారు. బాధిత రైతులకు హెక్టారుకు రూ.35 వేల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మరో తుపాను ముప్పు నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

బెంగళూరు ప్యాలెస్ రగడ - రాజకీయంగా డ్యామేజ్?

కడప : తెలుగు రాష్ట్రాల రాజకీయంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వైఎస్సార్ కుటుంబంలో ఆస్తుల తగాదాలు ఇప్పుడు చౌరస్తాకు వచ్చాయి. వైఎస్ కుటుంబంలో ఇప్పటికే సరస్వతి పవర్ షేర్లతో పాటు పలు ఆస్తుల వ్యవహారాలు ఎన్‌సిఎల్‌టి కోర్టు మెట్లు ఎక్కగా, తాజాగా బెంగళూరులోని యలహంక ప్యాలెస్ వివాదం సరికొత్త రాజకీయ దుమారాన్ని రేపుతోంది. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మధ్య సాగుతున్న ఈ శత్రుత్వం లో.. వైఎస్సార్ కూతురు షర్మిల తన కుమార్తె అంజలి వివాహ వేడుకను యలహంక ప్యాలెస్‌లో నిర్వహించాలని భావించడం, దానికి జగన్ భద్రతా కారణాలు చెబుతూ అనుమతించకపోవడం రాజకీయ వర్గాల్లో విస్తుపోయేలా చేస్తోంది. ఈ బెంగళూరు ప్యాలెస్ కేవలం ఒక విలాసవంతమైన భవనం మాత్రమే కాదు, వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలోనే కుటుంబం కోసం నిర్మించిన ఆస్తి. గతం నుండి షర్మిల ఇక్కడ సుదీర్ఘకాలం నివాసముండటంతో పాటు, కుటుంబ అవసరాలకు ఇది నిలయంగా మారింది. అందుకే తన కూతురు వివాహ శుభలేఖలలో కూడా షర్మిల వివాహ వేదికగా యలహంక ప్యాలెస్‌ను ముద్రించి ఆహ్వానాలు కూడా పంచారు. అయితే, నా ఇంట్లోకి వివాహ కేటరింగ్, ఈవెంట్ మేనేజర్లు, ఫోటోగ్రాఫర్లు రావడం వల్ల నా భద్రతకు, ప్రైవసీకి తీవ్ర ముప్పు ఏర్పడుతుంది అంటూ జగన్ లేఖ రాయడం, హైదరాబాద్ లోటస్ పాండ్‌ను వాడుకోవాలని సూచించడంపై షర్మిల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ తండ్రి వైఎస్సార్ కట్టించిన ఆస్తిలో తనకూ సమాన హక్కు ఉందని ఆమె వర్గం సెంటిమెంట్ అస్త్రాన్ని బలంగా ప్రయోగిస్తోంది. ఈ వివాదంలో సామాజికంగా, రాజకీయంగా లభిస్తున్న ప్రజాభిప్రాయాన్ని గమనిస్తే, సానుభూతి పవనాలు పూర్తిగా షర్మిల వైపే వీస్తున్నాయి. ఎంత రాజకీయం ఉన్నా, కన్న చెల్లెలి కూతురు పెళ్లికి.. అదీ సొంత మేనకోడలి కళ్యాణానికి ప్యాలెస్‌ను తిరస్కరించడం ఏ రకమైన సంస్కృతి అని నెటిజన్లు, ప్రజలు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఏపీలోని ప్రత్యర్థి పార్టీలు ఎన్డీయే, టీడీపీ నేతలు కూడా జగన్ వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. సొంత చెల్లెలికి, మేనకోడలికి న్యాయం చేయలేని నాయకుడు ప్రజలకు ఏం



న్యాయం చేస్తాడు? అంటూ చంద్రబాబు, నారా లోకేష్ విమర్శలు గుప్పిస్తుండటం వైఎస్సార్‌సీపీని తీవ్ర ఇరకాటంలో పడేసింది. ఇక పొలిటికల్ ఇమేజ్ పరంగా చూస్తే జగన్ మోహన్ రెడ్డికి ఈ ఘటన వల్ల జరిగే నష్టం అంతా ఇంతా కాదు. 2024 ఎన్నికల ఘోర పరాజయం తర్వాత వైఎస్సార్‌సీపీ మళ్లీ పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో, ఇటువంటి పర్సనల్ ఇష్యూస్ జగన్ ప్రజాదరణను మరింత దిగజారుస్తున్నాయి. ముఖ్యంగా కుటుంబ సభ్యులు, వైఎస్ విజయమ్మ కూడా షర్మిల పక్షాన నిలబడటంతో.. జగన్ వద్ద పనిచేస్తున్న రాజకీయ సలహాదారులు, కోటరీ ఆయనకు సరైన సలహాలు ఇవ్వడంలో ఘోరంగా విఫలమవుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సాంకేతిక, చట్టపరమైన, ప్రైవసీ సాకులు చెప్పి మేనకోడలి పెళ్లిని నిరోధించడం కంటే, పెద్ద మనసుతో వేడుకకు అనుమతిస్తే రాజకీయంగా పాయింట్లు స్కోర్ చేసే అవకాశం ఉండేదన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. జగన్ వైఖరి వెనుక ఉన్న పట్టుదల లేదా మంకుపట్టుదల ఆయనను రోజు రోజుకూ జనాల్లో ప్రతికూల నాయకుడిగా నిలబెడుతోంది. నేను చెప్పిందే వేదం, నా మాటే శాసనం అనే దోరణి రాజకీయంలోనైనా, కుటుంబంలోనైనా దెబ్బతీస్తుందనేది ఈ ఉదంతం నిరూపిస్తోంది. ఒకవేళ భద్రతే కారణమైతే పగడ్బందీ సెక్యూరిటీ అరెంజ్‌మెంట్స్ చేసుకుని పెళ్లి జరిపించే అవకాశాలు ఉన్నప్పటికీ.. అంతగా భీష్మించుకుని కూర్చోవడం వల్ల వైఎస్సార్ అభిమానుల్లో సైతం జగన్ పట్ల తీవ్ర నైతిక అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ బెంగళూరు ప్యాలెస్ వివాదం కేవలం ఒక ఇల్లు లేదా కళ్యాణ వేదికకు పరిమి తమైన సమస్య కాదు. వైఎస్ కుటుంబంలో ఏర్పడిన ఆస్తులు, రాజకీయ వారసత్వ పోరు క్లైమాక్స్‌కు చేరిందనడానికి ఇది స్పష్టమైన సంకేతం. సలహాదారుల లోపమో లేక సొంత పట్టుదలో కానీ, ఈ వివాదంలో జగన్ తన ఇమేజ్‌ను మరింత డ్యామేజ్ చేసుకుంటుంటే.. షర్మిల మాత్రం బాధితురాలిగా ప్రజా సానుభూతిని కూడగట్టుకోవడంలో ముందంజలో ఉన్నారు. రాబోయే రోజుల్లో ఈ ఆస్తుల రగడ కోర్టుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో, వైఎస్సార్‌సీపీపై ఎలాంటి రాజకీయ ప్రభావం

రాజకీయాల్లో బంధువులు... వేర్వేరు పార్టీల్లో కుటుంబసభ్యులు

విజయవాడ : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సమరం రక్త సంబంధీకులు, బంధువుల మధ్య హోరాహోరీ పోరుగా రూపాంతరం చెందింది. రాజకీయ సమీకరణాలు, రిజర్వేషన్ల కేటాయింపుల పుణ్యమాని ఒకే కుటుంబానికి చెందిన వారు వేర్వేరు జెండాలు పట్టుకుని ఒకరిపై ఒకరు పోటీకి సిద్ధమవడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఎన్నికల వేళ పల్లెల్లో నెలకొన్న ఈ విచిత్రమైన వాతావరణం ఓటర్లతో పాటు స్థానికంగా హాట్ టాపిక్ అవుతోంది. మహిళా రిజర్వేషన్ అయిన చోట భార్యాభర్తలు కలిసి పోటీ చేస్తుంటే, మరికొన్ని చోట్ల ఒకే కుటుంబం నుంచి ఒకే స్థానానికి పోటీపడుతూ పదవి తమ గుమ్మం దాటకుండా చూపుకుంటున్నారని వ్యాఖ్యా నిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి స్థానాలు పదుల సంఖ్య లో ఉన్నట్లు చెబుతున్నారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలంలోని కలివరం ఎంపీటీసీ స్థానానికి ఒకే కుటుం బానికి చెందిన తోడికోడళ్లు బుద్దేపు లక్ష్మి (తెలుగుదేశం పార్టీ), బుద్దేపు కూరమ్మ (వైఎస్సార్సీపీ) నామినేషన్లు దాఖలు చేశారు. ఒకప్పుడు ఇదే స్థానం కోసం అన్నదమ్ములు తలపడగా, ఇప్పుడు మహిళలకు రిజర్వు చేయడంతో తమ భార్యలను రణరంగంలోకి దించారని చెబుతున్నారు. ఇదే రీతిలో నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలోని మొగళ్లూరు ఎంపీటీసీ స్థానం ఎస్సీ మహిళకు రిజర్వ్ అయింది. ఈ స్థానం కోసం తోడికోడళ్లు అయిన కూకట్ల శంకరమ్మ (టీడీపీ), కూకట్ల ఉష (వైఎస్సార్సీపీ) సర్వశక్తులు ఒడ్డుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డులు ఎంపీటీసీ స్థానాల విభజన తీరు కుటుంబాల మధ్య రాజకీయ విభేదాలకు ఆజ్యం పోసింది. ఉమ్మడి కుటుంబాల్లో కలిసిమె లిసి ఉండే సొంత అన్నదమ్ములు, బావబావమరుదులు సైతం వేర్వేరు పార్టీల కండువాలు కప్పుకుని బరిలో నిలుస్తున్నారు. ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు ఎవరి పార్టీ వ్యూ హాల్లో వారు బిజీగా ఉంటూ, బహిరంగ ప్రచారంలో ఒకరిపై ఒకరు విమర్శలు సంధించుకుంటున్న దృశ్యాలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఇక కాకినాడ జిల్లా రౌతులపూడిలో అయితే ఒకే కుటుంబం నుంచి భార్యాభర్తలు పైలా అశోక్, సౌజన్యలు వేర్వేరు ఎంపీటీసీ స్థానాల నుంచి టీడీపీ అభ్యర్థులుగా పోటీ చేస్తుండగా, అదే కుటుంబానికి చెందిన లోవ కళ్యాణి (సౌజన్య ఆడపడుచు వరుస) జెడ్పీటీసీ స్థానానికి బరిలో నిలిచి వినూత్న రాజకీయం నడిపిస్తున్నారు. మరోవైపు ఉమ్మడి గోదావరి జిల్లాలోని కడియం మండలంలో ఎంపీపీ పోరు రాజకీయంగా పీక్స్‌కి చేరింది. ఇక్కడ ఎంపీపీ పదవి జనరల్ మహిళకు కేటాయించడంతో ప్రముఖ నర్సరీ రైతులు తమ సకుటుంబంగా ఎన్నికల బరిలోకి దిగారు. కూటమి తర ఫున బోడపాటి గోపాలకృష్ణ భార్య పుణ్యవతి, వైసీపీ తరఫున తాడాల విష్ణు చక్రవర్తి భార్య రాజరాజేశ్వరి ఈ పదవి కోసం పోటీపడుతున్నారు. కేవలం భార్యలే కాకుండా, ఆ భర్తలు కూడా వేర్వేరు ఎంపీటీసీ స్థానాల నుంచి పోటీ చేస్తుండటంతో ఈ కడియపులంక రాజకీయం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. గ్రామాల్లో సొంత వాళ్ల పంచాయితీ నడుస్తుం డటంతో ఓటర్లు డైలమాలో పడుతున్నారని చెబుతున్నారు. బంధుత్వానికి పెద్దపీట వేసి ఎవరికో ఒకరికి ఓటేయాలా? లేక తాము నమ్మిన పార్టీ సిద్ధాంతాలు, అభ్యర్థుల సమర్థతను బట్టి తీర్పునివ్వాలా? అని తేల్చుకోలేక తలలు పట్టుకుంటున్నారని అంటున్నారు. ఎన్నికల పోరు ముగిసి, ఫలితాలు వెలువడిన తర్వాత గెలుపు

పోలింగ్‌కు సర్వం సిద్ధం!

-మొదటిపేజీ తరువాయి

హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు భద్రత కల్పించినట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తగిన బందోబస్తు ఏర్పాటు చేశామని, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను డీజీపీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. కలెక్టర్లు, ఎస్పీలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటున్నట్లు తెలిపారు.

సీసీ కెమెరాలు.. వెబ్‌కాస్టింగ్

పోలింగ్ కేంద్రాలతో పాటు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాల నిఘా, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు పునేఠా చెప్పారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ సరళిపై వివరాలు వెల్లడిస్తామని, ఎక్కడైనా అక్రమాలు చోటుచేసుకుంటే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఓటింగ్ శాతం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

ఎన్నికల సిబ్బందికి పెరిగిన పారితోషికం

ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ప్రభుత్వం పారితోషికాన్ని పెంచింది. విధి నిర్వహణలో ప్రమాదాలు సంభవిస్తే అందించే పరిహారంలోనూ మార్పులు చేసింది. కేటగిరీల వారీగా గతంలో ఉన్న పారితోషికాలను సవరిస్తూ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ జీవో నంబర్లు 1345, 1346 జారీ చేశారు. దీంతో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి అదనపు ఆర్థిక ప్రయోజనం కలగనుంది.ః

జగన్ అక్రమాస్తుల కేసుల్లో కదలిక!

-మొదటిపేజీ తరువాయి

20 ఛార్జిషీట్లలో 141 డిశ్చార్జి పిటిషన్లు దాఖలయ్యాయి. ఇండియా సిమెంట్స్ కేసులో డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు పూర్తవడంతో తాజాగా భారతీ సిమెంట్స్ అభియోగపత్రంపై కోర్టు దృష్టి సారించింది. ఈ కేసులో జగన్‌తో పాటు విజయసాయిరెడ్డి, వి.డి. రాజగోపాల్, బి. కృపానందం, జెల్లా జగన్‌మోహన్‌రెడ్డి, భారతీ సిమెంట్స్ సంస్థ దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు జరగాల్సి ఉంది. అరబిందో, హెటిరో, జగతి పబ్లికేషన్స్, రాంకీ ఫార్మా, వాన్‌పిక్, దాల్మియా సిమెంట్స్, ఇండియా సిమెంట్స్ తదితర కేసుల్లో దాఖలైన డిశ్చార్జి పిటిషన్లపై ఇప్పటికే వాదనలు పూర్తయ్యాయి. మరోవైపు లేపాక్షి నాలెడ్జ్ హబ్, ఇందూ టెక్ జోన్, హౌసింగ్ బోర్డు ప్రాజెక్టులు, పెన్నా సిమెంట్స్ కేసుల్లో పిటిషన్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి.

14 ఏళ్లుగా కొనసాగుతున్న జాప్యం..

జగన్ అక్రమాస్తుల కేసులకు సంబంధించి సీబీఐ తొలి ఛార్జిషీటును 2012 మార్చిలో దాఖలు చేసింది. చివరి ఛార్జిషీటు 2014లో దాఖలైంది. అనంతరం 2016 నుంచి 2021 మధ్య ఈడీ మరో తొమ్మిది ఛార్జిషీట్లు దాఖలు చేసింది. మొత్తం 20 ఛార్జిషీట్లలో జగన్‌తో పాటు ఇతర నిందితులు 141 డిశ్చార్జి పిటిషన్లు వేశారు. అయితే సుమారు 14 ఏళ్లుగా ఈ పిటిషన్లపై తుది నిర్ణయం వెలువడలేదు. డిశ్చార్జి పిటిషన్లపై తీర్పులు వచ్చిన తర్వాతే నిందితులపై అభియోగాల నమోదు, తదుపరి విచారణ ప్రక్రియ ముందుకు సాగాల్సి ఉంటుంది. పిటిషన్లు ఒకదానితో మరొకటి సంబంధం కలిగి ఉండటంతో అన్నింటిపై వాదనలు పూర్తయిన తర్వాతే నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది.

న్యాయమూర్తుల బదిలీలతోనూ జాప్యం..

అన్ని కేసుల్లోనూ నిందితులుగా ఉన్న జగన్, విజయసాయిరెడ్డి ఒకేసారి వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని కోర్టును ఆశ్రయించడంతో గతంలో విచారణ కొంతకాలం నిలిచిపోయింది. అనంతరం సీబీఐ ఛార్జిషీట్లపై రోజువారీ విచారణ ప్రారంభమైనప్పటికీ, న్యాయమూర్తుల బదిలీల కారణంగా ప్రక్రియకు ఆటంకాలు ఎదురయ్యాయి. గత 12 ఏళ్లలో ఎనిమిది మంది న్యాయమూర్తులు బదిలీ కావడంతో కొన్ని సందర్భాల్లో విచారణ మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వచ్చింది.

త్వరగా తేల్చాలంటున్న దర్యాప్తు సంస్థలు..

కేసుల్లో నిందితులుగా ఉన్న కొందరు వ్యక్తులు ఇప్పటికే మరణించారు. మరోవైపు డిశ్చార్జి పిటిషన్లపై విచారణ సుదీర్ఘకాలంగా కొనసాగుతుండటంపై సీబీఐ, ఈడీ అసహనం వ్యక్తం చేస్తున్నాయి. విచారణలో జాప్యానికి నిందితుల వైఖరే కారణమని సీబీఐ గతంలో తెలంగాణ హైకోర్టు, సుప్రీంకోర్టుకు నివేదించింది. కేసులను త్వరగా తేల్చాలని కోరుతూ ఈడీ ఇటీవల తెలంగాణ హైకోర్టును కూడా ఆశ్రయించింది. ప్రస్తుతం సీబీఐతో పాటు ఈడీ కేసుల్లోనూ రోజువారీ విచారణ కొనసాగుతోంది.

బాధిత విద్యార్థినికి అండగా సీఎం చంద్రబాబు!

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చారు. విద్యార్థిని ప్రాణాలు కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. ఘటనకు పాల్పడిన నిందితుడిని వెంటనే పట్టుకుని చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

వైద్యంపై ప్రత్యేక ఆరా..

అనంతరం విద్యార్థినికి అందుతున్న వైద్య సేవలు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీతతో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. చికిత్సలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఇదే ఘటనలో గాయపడిన మరో విద్యార్థినికి కూడా మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో చోటుచేసుకున్న ఘటనపై సీఎం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

రాఘవేంద్రరావు మరదలు, జగపతిబాబు చెల్లెలు.. మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ

గుంటూరు : గుంటూరు కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ కుటుంబ నేపథ్యంపై ఆసక్తికర సమాచారం వెలుగుచూసింది. ఆమె విజయాన్ని కాంక్షిస్తూ ఇద్దరు సినీ ప్రముఖులు వీడియో సందేశాలు విడుదల చేశారు. ఆ ఇద్దరూ లక్ష్మీ అపర్ణకు దగ్గర బంధువులుగా చెబుతున్నారు. లక్ష్మీ అపర్ణను గుంటూరు మేయరుగా గెలిపించాలని దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు, ప్రముఖ హీరో జగపతిబాబు ప్రత్యేకంగా వీడియోలు విడుదల చేశారు. రాఘవేంద్రరావు, మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ భర్త కోవెలమూడి రవీంద్ర సోదరులుగా చెబుతున్నారు. అదేవిధంగా లక్ష్మీ అపర్ణ తనకు సోదరి అంటూ స్వయంగా జగపతిబాబు వెల్లడించారు. గుంటూరు టీడీపీ నేత, మాజీ మేయర్ రవీంద్ర అలియాస్ నాని రాజకీయాల్లో చాలా సీనియర్. అయినప్పటికీ ఆయన బంధుత్వంపై గుంటూరు వాసులకు తప్ప రాష్ట్రంలో ఇతర ప్రాంతాల వారికి తెలియదు. తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల పోరులో రవీంద్ర కుటుంబం దిగడంతో ఆయన బంధువులు బయటకు వస్తున్నారు. కోవెలమూడి లక్ష్మీ అపర్ణను గెలిపించాలని కోరుతున్నారు. ఇందులో సినీ ప్రముఖులు అయిన రాఘవేంద్రరావు, జగపతిబాబు విడుదల చేసిన వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి గుంటూరు ప్రజలకు విన్నపం నా చెల్లి లక్ష్మీ అపర్ణ మేయరుగా పోటీ చేస్తున్నారని జగపతిబాబు విడుదల చేసిన వీడియో ఆకట్టుకుంటోందని చెబుతున్నారు. ప్రజలు చాలా తెలివైన వారని, ఎవరిని గెలిపించాలో వారికి బాగా తెలుసు అన్న జగపతిబాబు గత ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించినట్లుగానే లక్ష్మీ అపర్ణను గెలిపించాలని కోరారు. నా చెల్లికి మంచి మనసు ఉంది. సమర్థురాలు అంటూ ఆయన కితాబునిచ్చారు. ఇక జగపతిబాబు చెల్లెలుగా లక్ష్మీ అపర్ణను పరిచయం చేయడంతో వారి మధ్య బంధుత్వంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందిప్రముఖ నిర్మాత వీబీ రాజేంద్రప్రసాద్ కుమారుడైన జగపతిబాబుకు ఇద్దరు సోదరులు మాత్రమే ఉన్నారని సమాచారం. అయితే లక్ష్మీ అపర్ణ కుటుంబంతో దగ్గర సంబంధం ఉండటం, బంధుత్వం కారణంగా ఆమె సోదరి అవుతారని అంటున్నారు. మొత్తానికి గుంటూరు మేయరు అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణకు మద్దతుగా సినీ ప్రముఖులతోపాటు పారిశ్రామిక, వ్యాపార దిగ్గజాలు సైతం బయటకు వస్తుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందని అంటున్నారు. శుక్రవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియగా, సినీ ప్రముఖులు విడుదల చేసిన వీడియోలు మాత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో గుంటూరు కూటమి మేయర్

సంబేపల్లి జడ్పీటీసీ కూటమి అభ్యర్థి మల్లు కరుణ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

సంబేపల్లి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం జడ్పీటీసీ కూటమి అభ్యర్థి శ్రీమతి మల్లు కరుణ గారికి మద్దతుగా శనివారం శతమానం భవతి ఫంక్షన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కూటమి అభ్యర్థి మల్లు కరుణ గారి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించి, భారీ మెజారిటీతో మల్లు కరుణ గారిని గెలిపించేలా కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలంతా ఐకమత్యంతో పనిచేయాలని, ప్రతి కార్యకర్త ఎన్నికల ప్రచారంలో కీలక పాత్ర పోషించాలని మంత్రి కోరారు. ఈ సమావేశంలో స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వై.సి.పి జడ్పీటీసీ ప్రచారంలో అపూర్వ మైన ఆదరణ.

అనంతగిరి సమగ్ర అభివృద్ధే నా లక్ష్యం

జడ్పిటిసి అభ్యర్థినిదూరు జయవర్ధిని.

అనంతగిరి మండలం. అక్టోబర్ 31. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతా రామరాజు జిల్లా. అనంతగిరి మండలం. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగం గా అనంతగిరి జడ్పీ.టీ.సీ అభ్యర్థిని దూరు జయవర్ధినికి ప్రజల నుంచి అపూర్వమైన ఆదరణ లభిస్తోంది. మండలంలో ఆమె చేపడుతున్న ప్రచార– పర్యటనలకు గ్రామగ్రామాన ప్రజలు, మహిళలు, యువకులు బారులు తీరి అశేష జనవాహిని మధ్య ఘనస్వాగతం పలుకుతు న్నారు. శనివారం మండల పరిధిలోని వేంగడా. పైనంపాడు. కివర్ల. పెద్దకోట. పినకోట. జీన పాడు వివిధ గ్రామ పంచాయతీలలో జరిగిన విస్తృత ప్రచారంలో జడ్పీ.టి.సి జయవర్తిని ఎం.పీ.టీ.సీ కొన్నోడి. చంపవతి బాడం. నాగేశ్వరరావు కాదేల. అనూష్ జన్ని. జోగారావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మహిళలు హారతులు పట్టి, మంగళహారతులతో నీరాజనాలు అర్పించారు. ప్రజల ప్రేమాభిమానాల నడుమ ప్రచారం హోరెత్తింది.

గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ప్రచారం. ప్రజలతో కోన రఘుపతి ముఖాముఖి

బాపట్ల, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గంలో పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పిట్టలవానిపాలెం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. భవనంవారిపాలెం, చౌడుపాలెం, కోమలి, సంగుపాలెం, కోడూరు, పిట్టలవానిపాలెం, అల్లూరు, ఖాజీపాలెం, అలకాపురం గ్రామాల్లో ప్రజలను కలుసుకుంటూ ఎన్నికల ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నలు లేవనెత్తారు. స్థానిక సమస్యలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోన రఘుపతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గన్నవరంలో హోరెత్తిన ఎన్నికల ప్రచారం!

కంకి కొడవలి, ఫ్యాన్ గుర్తులపై ఓట్లు వేయాలని అభ్యర్థన

సీపీఐ, వైసీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం

ఎటపాక, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. కృష్ణవరం ఎంపీటీసీ సీపీఐ అభ్యర్థి సున్నం పున్నమ్మ, జెడ్పీటీసీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాకా కామేశ్వరి విజయమే లక్ష్యంగా ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసిన నాయకులు

ప్రచారంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లిన నాయకులు, కార్యకర్తలు అభ్యర్థుల విజయానికి మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరారు. కృష్ణవరం ఎంపీటీసీ అభ్యర్థి సున్నం పున్నమ్మను కంకి కొడవలి గుర్తుపై, జెడ్పీటీసీ అభ్యర్థి కాకా కామేశ్వరిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం అభ్యర్థులకు అవకాశం కల్పించాలని కోరుతూ ఓటర్లతో మమేకమయ్యారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ, సీపీఐ సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారాయణ, వైసీపీ మండల కార్యదర్శి ఆకుల దయాకర్, మాజీ సర్పంచ్ భద్రమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు. సీపీఐ, వైసీపీ కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు మధ్య ఎంఈఓ శ్రీనివాసులు పదవీ విరమణ

అన్నమయ్య జిల్లా గాలి వీడు మండలంలో మండల విద్యాశాఖ అధికారిగా (ఎంఈఓ 2) విధులు నిర్వహించిన శ్రీనివాసులు శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఉద్యోగులు ఆయనను ఘనంగా సత్కరించి, శాలువా కప్పి పూలమాలలతో అభినందనలు తెలిపారు. ఆయన విధి నిర్వహణలో అందించిన సేవలను ఈ సందర్భంగా ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. విద్యాశాఖలో ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఉద్యోగులు ఆకాంక్షించారు.

రాప్తాడు పాఠశాలలో ఉన్మాది వీరంగం విద్యార్థినులపై రంపంతో దాడి చేయడం దారుణం

విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించాలి బాధ్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

యండి పి యస్ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపల్లి శేఖర్ మాదిగ దళ పోరాట సమితి

రాయచోటి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా రాప్తాడు పాఠశాలలో చోటుచేసుకున్న ఉన్మాది దాడి ఘటనను యండి పి యస్మాదిగ దళ పోరాట సమితి అధ్యక్షుడు పెద్దపల్లి శేఖర్ తీవ్రంగా ఖండించారు. తరగతి గదిలోకి చొరబడిన ఉన్మాది విద్యార్థినిపై రంపంతో దాడి చేయడంతో పాటు, అడ్డొచ్చిన మరో విద్యార్థినిపై కూడా దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనలకు గురై కన్నీళ్లు పెట్టుకోవడం హృదయవిదారకమని అన్నారు. పాఠశాలల్లోనే విద్యార్థులకు రక్షణ లేకపోవడం ప్రభుత్వ భద్రతా వైఫల్యాలకు నిదర్శనమని విమర్శించారు. ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపి దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో పటిష్టమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థుల ప్రాణాలకు భరోసా కల్పించలేని విద్యావ్యవస్థ ఎవరి కోసం?

ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని యండి పి యస్ మాదిగ దళ పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లిశేఖర్ మాదిగ డిమాండ్ చేశారు.

తుఫాను ప్రభావిత ఉద్యాన పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

--రైతులకు పలు సూచనలు..

--తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచన

కాకినాడ జిల్లా అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ఇటీవల సంభవించిన తుఫాను కారణంగా దెబ్బతిన్న ఉద్యాన పంటలను పెద్దాపురం ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, ఏరువాక కేంద్రం బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. కిర్లంపూడి, ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాల్లో ఏలేశ్వరం ఉద్యాన శాఖాధికారి కె దివ్యశ్రీతో కలిసి పర్యటించి పంటల పరిస్థితిని అంచనా వేశారు. ఈ సందర్భంగా అరటి, పామాయిల్, బొప్పాయి, ఆనప, బెండ, కాకర, పందిరి చిక్కుడు తదితర పంటలను పరిశీలించి రైతులకు పలు యాజమాన్య సూచనలు చేశారు. పొలాల్లో వర్షపు తడి పూర్తిగా ఆరిన తర్వాత మొక్కల మొదళ్ల వద్ద రిడోమిల్ ఎం.జెడ్ లీటరు నీటికి 2 గ్రాములు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు కలిపి మొదళ్లను తడపాలని

సూచించారు. అనంతరం తెగుళ్ల నివారణ మందుల పిచికారీ పూర్తయ్యాక 13-0-45 (పొటాషియం నైట్రేట్) పోషకాన్ని వారం రోజుల వ్యవధిలో రెండు నుంచి మూడు దఫాలుగా పిచికారీ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్తలు డాక్టర్ పి సునీత, అవని, ఏరువాక కేంద్రం బృందం, ఉద్యాన శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పురుషోత్తపట్నంలో వైఎస్సార్‌సీపీ ప్రచార హోరు!

సుందరయ్య నగర్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులు

బొగ్గ అరుణ, కాకా కామేశ్వరికి ప్రజల మద్దతు కోరిన పార్టీ శ్రేణులు

ఎటపాక, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్య నగర్ కాలనీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుతో బరిలో నిలిచిన ఎంపీటీసీ అభ్యర్థి బొగ్గ అరుణ, జెడ్పీటీసీ అభ్యర్థి కాకా కామేశ్వరి శనివారం కాలనీలో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేసిన నవరత్నాలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చేకూరిన లబ్ధిని నాయకులు ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను గుర్తుచేస్తూ ప్రజల మద్దతును కోరారు.

అభ్యర్థులకు మద్దతుగా పార్టీ శ్రేణులు

కాలనీలోని ప్రతి వీధిలోనూ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభ్యర్థులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. మహిళలు, యువత, స్థానిక ప్రజలను కలుసుకుంటూ గ్రామ సమస్యలు,

అభివృద్ధి అంశాలపై చర్చించారు. అభ్యర్థులకు ప్రజల నుంచి సానుకూల స్పందన లభించిందని పార్టీ నాయకులు తెలిపారు.

అభివృద్ధి కొనసాగాలంటే గెలిపించండి

గ్రామాభివృద్ధి, మండల అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని నాయకులు కోరారు. ఎంపీటీసీ అభ్యర్థి బొగ్గ అరుణకు, జెడ్పీటీసీ అభ్యర్థి కాకా కామేశ్వరికి తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల ప్రతినిధులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గాలివీడులో నలుగురిపై బైండోవర్ కేసులు

గాలివీడు మండల పరిధిలో గంజాయి, డీపీఎల్ కేసులకు సంబంధించి నలుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు లక్కిరెడ్డిపల్లి ఎక్సైజ్ అధికారులు తెలిపారు. లక్కిరెడ్డిపల్లి ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్, ఎక్సైజ్ ఎస్ఐ మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి పి. జిలానీ ఖాన్, డి. రాము, రమణయ్య, రామచంద్ర నాయుడులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని గాలివీడు తహసీల్దార్ భాగ్యలత ఎదుట హాజరుపరిచారు. ఎన్నికల వేల అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట పోలీస్ బందోబస్తు

700 మంది సిబ్బందితో భద్రత.

డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిఘా

బాపట్ల అక్టోబర్ 31 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి) చీరాల, రేపల్లె మున్సిపాలిటీల్లో నవంబర్ 1న జరగనున్న ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. శనివారం చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల విధులకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించి విధులపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రెండు మున్సిపాలిటీల పరిధిలో సుమారు 700 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 10 అత్యంత సమస్యాత్మక, 26 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, అక్కడ అదనపు బలగాలతో పాటు డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల పర్యవేక్షణకు 19 రూట్ మొబైల్స్, 8 స్ట్రైకింగ్ ఫోర్స్, 5 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను సిద్ధం చేశామన్నారు. ఎన్నికల విధుల్లో సమర్థ (సమర్త్) మొబైల్ యాప్‌ను వినియోగిస్తున్నామని, అత్యవసర సమయంలో (సాస్) బటన్ ద్వారా సమాచారం అందితే సమీప పోలీస్ బలగాలు వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న 2,646 మందిపై ముందస్తు బైండోవర్ చర్యలు తీసుకున్నామని, ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై ఐదు కేసులు నమోదు చేశామని వెల్లడించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించినా, ఓటర్లను ప్రలోభపెట్టినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవాంఛనీయ ఘటనలపై పోలీస్ ఎలక్షన్ సెల్ కంట్రోల్ రూమ్ 8333813228 లేదా 112కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్. సుధాకర్, చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె దాహం... రోడ్లు.... అభివృద్ధి చేస్తా....

ప్రతి గ్రామానికి రోడ్లు
- పల్లె దాహం తీర్చేందుకు మంచినీటి సరఫరా
- ఎన్నికల ప్రచారంలో దేవనకొండ జడ్పిటిసి అభ్యర్థి డాక్టర్ సాధిక
- సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని విన్నపం
- తనతో పాటు కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను కూడా ఆశీర్వదించాలని చేతులు జోడించి కోరిన వైద్యురాలు

దేవనకొండ : 31-10-2026: దేవనకొండ మండలంలోని ప్రతి గ్రామానికి రోడ్ల సౌకర్యం కల్పించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలుగుదేశం పార్టీ జెడ్పిటిసి అభ్యర్థి డాక్టర్ షేక్ సాధిక అన్నారు. శనివారం ఆమె టిడిపి మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ గారు, టిడిపి సీనియర్ నాయకులు ఈదుల దేవరబండ సుభాన్ గారితో కలిసి దేవనకొండ మండలంలోని గద్దెరాళ్ల, పల్లెదొడ్డి, జిల్లేడుబుడకల, మాధపురం ఓబుళపురం, కప్పట్రాళ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆ గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. కలిసిన ప్రతి ఒక్కరినీ అమ్మ.. అక్క.. అన్న.. అవ్వ తాత అంటూ ఆప్యాయంగా పలకరించి, మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తు పై వేసి తనను జడ్పిటిసిగా గెలిపించాలని చేతులు జోడించి అభ్యర్థించారు. ఎన్నికల్లో తనతో పాటు టిడిపి, కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను కూడా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను జెడ్.పి.టి.సి. గా గెలిపిస్తే మండలంలోని ప్రతి గ్రామానికి రోడ్ల సౌకర్యాలు మెరుగుపరిస్తానని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యం మెరుగుపడితే అభివృద్ధి సాధ్యం అవుతుందని వెల్లడించారు. అంతే కాకుండా పల్లె దాహం తీర్చేందుకు ప్రతి గ్రామంలో మంచినీటి వసతి కల్పించేందుకు పూర్తిస్థాయిగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. సిఎం చంద్రబాబు గారు, మంత్రి నారా లోకేష్ గారు, నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి అక్క గారి సహకారంతో మండల పరిశుభ్రత, ప్రజల వైద్యం, ఆరోగ్యం కోసం కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తారని తెలిపారు. టిడిపి మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ గారు, టిడిపి సీనియర్ నాయకులు ఈదుల దేవరబండ సుభాన్ మాట్లాడుతూ దేవనకొండ మండలం అభివృద్ధి సిఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి సైకిల్ గుర్తుపై ఓటు వేసి జెడ్.పి.టి.సి. అభ్యర్థి డాక్టర్ షేక్ సాధిక తో పాటు టిడిపి, కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను కూడా గెలిపించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారం, సౌకర్యాలు కల్పించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు, నాయకులు బండిగింజల రంగన్న, ఖాసీమ్, మధు, ఐటీడీపి రామాంజి, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

జై తెలుగుదేశం.. జై చంద్రబాబు గారు.. జై నారా లోకేష్ గారు, జై వైకుంఠం జ్యోతి అక్క గారు.. జై దేవనకొండ..

మీ ఓటు - మన భవిష్యత్తు - ఫ్యాన్ గుర్తే మన గుర్తు.. షోడే మహేంద్ర కుమార్ విజయమే మన లక్ష్యం!

కూనవరం--1 ఎంపీటీసీగా సోదే మహేంద్ర కుమార్‌ను గెలిపించండి!
సీపీఎం పార్టీ బలపరిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోదే మహేంద్ర కుమార్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి.

కూనవరం: అక్టోబర్ 31, (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు) కూనవరం మండలం కూనవరం--1 ఎంపీటీసీ స్థానానికి సీపీఎం పార్టీ బలపరిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోదే మహేంద్ర కుమార్ ప్రజల ముందుకు వస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామ అభివృద్ధి, పేదలు, గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలో నిలిచిన తనకు ప్రజల ఆశీర్వాదం, ఆదరణ అందించాలని ఆయన కోరుతున్నారు. కూనవరం--1 ఎంపీటీసీ పరిధిలోని ఓటర్లందరూ ఒక్కసారి ఆలోచించి, అభివృద్ధికి తోడ్పడే విధంగా తనకు ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోదే మహేంద్ర కుమార్ విజ్ఞప్తి చేస్తున్నారు. మీ ఓటు -- గ్రామాభివృద్ధికి బాట! ఫ్యాన్ గుర్తుకు ఓటు -- సోదే మహేంద్ర కుమార్‌కు విజయం!

ఎమ్మెల్యే సత్యప్రభ ఆశీస్సులతో జడ్పీటీసీ బరిలో రొంగల సత్యనారాయణ

--30 ఏళ్ల రాజకీయ అనుభవం.. ప్రత్తిపాడు అభివృద్ధే లక్ష్యం!
--కూటమి జడ్పీటీసీ అభ్యర్థి రొంగల సత్యనారాయణ ప్రత్యేకతలు

కాకినాడ జిల్లా అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ బాధ్యతలు, ప్రజా సమస్యలపై అవగాహన, సౌమ్య స్వభావం ఇవే కూటమి జడ్పీటీసీ అభ్యర్థి రొంగల సత్యనారాయణ ప్రత్యేకతలు. ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామానికి చెందిన ఆయన, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆశీస్సులతో కూటమి పార్టీల మద్దతుతో తెలుగుదేశం పార్టీ తరఫున జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ప్రజాసేవలో మూడు దశాబ్దాల అనుభవం రాజకీయాల్లో 30 ఏళ్లుగా కొనసాగుతున్న రొంగల సత్యనారాయణ ఏలూరు గ్రామ సర్పంచ్‌గా రెండుసార్లు, ఎంపీటీసీగా ఒకసారి పనిచేశారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకున్న ఆయన, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారు.

మండల సమగ్ర అభివృద్ధే ధ్యేయం

జడ్పీటీసీగా అవకాశం కల్పిస్తే ప్రత్తిపాడు మండలంలోని గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నది ఆయన లక్ష్యం. రైతులు, మహిళలు, యువత, బీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రయత్నించాలని భావిస్తున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

ఎమ్మెల్యే సత్యప్రభ సహకారంతో అభివృద్ధికి బాటలు

ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సహకారంతో ప్రత్తిపాడు మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని రొంగల సత్యనారాయణ లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజకీయ అనుభవాన్ని ప్రజాసేవకు ఉపయోగిస్తూ, గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేయాలనే ఉద్దేశంతో ఎన్నికల బరిలో నిలిచారు.

చీరాల, రేపల్లెలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

నవంబర్ 1న పోలింగ్. 3న ఓట్ల లెక్కింపు
ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్
ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి కలెక్టర్ వినోద్ కుమార్

బాపట్ల అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) చీరాల, రేపల్లె మున్సిపాలిటీల్లో ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. నవంబర్ 1వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. నవంబర్ 3వ తేదీ మంగళవారం ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ కోరారు. చీరాల మున్సిపాలిటీ పరిధిలో 44 వార్డులకు గాను 88 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ మొత్తం 69,557 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మున్సిపల్ చైర్మన్ పదవికి 8 మంది అభ్యర్థులు, వార్డు సభ్యుల స్థానాలకు 163 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఓట్ల లెక్కింపు కోసం చీరాలలోని సీఈసీ కళాశాలను కౌంటింగ్ కేంద్రంగా నిర్ణయించారు. అదేవిధంగా రేపల్లె మున్సిపాలిటీలో 36 వార్డులకు గాను 44 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 37,008 మంది ఓటర్లు ఉన్నారు. చైర్మన్ పదవికి ఐదుగురు, వార్డు సభ్యుల స్థానాలకు 82 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఒకటో వార్డులో అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఓట్ల లెక్కింపు రేపల్లెలోని ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటు కీలకమని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటర్లు నిర్ణీత సమయానికి తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు వేయాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులకు సహకరించాలని, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఎంపీటీసీ అభ్యర్థుల విజయానికి జనసేన ఇంటింటి ప్రచారం

బాపట్ల అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా జనసేన పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. బాపట్ల నియోజకవర్గంలోని కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం, చింతాయపాలెం ఎంపీటీసీ సెగ్మెంట్లలో జనసేన నాయకులు, కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ అభ్యర్థి రేవతి సూరినేని, చింతాయపాలెం ఎంపీటీసీ అభ్యర్థి సుందరమ్మ కోనేటి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా స్థానిక నాయకులు ప్రజలతో మమేకమవుతూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జనసేన బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త, స్థానిక ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, ఇక్కుర్తి లక్ష్మీనరసింహా, జనసేన నాయకుడు విన్నకోట సురేష్, కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు గరిగంటి శ్రీనివాసరావు, పెద్దమల్లు వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు మాడ శ్రీనివాసరావు, దుప్పలపూడి రాజశేఖర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్కసారి గెలిపించండి!..

మీసమస్యలకు పరిస్కారం నేనుచూపిస్తా!..
ఐదేళ్లుసేవచేస్తా!..

వరరామచంద్రాపురం, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి ప్రతినిధి) మీ కోసం మేం పోరాటం చేస్తాం, శ్రీరామగిరి ఏం, పి.టి,సి, గా పులి సంతోష్ కుమార్, జడ్పీ.టి.సి, అభ్యర్థిగా కారం సుజాత,ను గెలిపించాలని రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు,కోరారు. శనివారం స్థానిక సంస్థలు ఎన్నికల్లో, ఎం.పి. టి.సి, అభ్యర్థి పులి సంతోష్ కుమార్,ను పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, అభ్యర్థి పులి సంతోష్ కుమార్, మాట్లాడుతూ యువకుడు డైనమిక్,లీడర్ పులి సంతోష్ కుమార్,కి జడ్పీ.టి.సి,అభ్యర్థిగా పోటీలో ఉన్న కారం సుజాత, గెలిపించి, సమసమాజ అభివృద్ధికి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. మీకే చిన్న సమస్య వచ్చినా, సి.పి.ఎం, పార్టీ అండగా ఉంటుందని, పులి సంతోష్ కుమార్,ను గెలిపిస్తే 5 సేవలందిస్తారని చెప్పారు. కల్లూరు, చొక్కనపల్లి, రెడ్డిగుంపు, శ్రీరామగిరి, మొద్దులగూడెం, సీతంపేట, రాజుపేట, గ్రామాల్లో మీ రేసే ఓట్లు భారీ మెజారిటీకీ దోహాధ పడతాయని వివరించారు. గెలుపు ఖాయమని, మెజారిటీ దిశగా మీ ఓట్లతో దీవించాలని విజ్ఞప్తి చేశారు. యువకుడు ఉత్సహావంతుడు మీరు గెలిపిస్తే మీసమస్యలను తీర్చడంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మీ రేసే ఓటు పోరాటానికి ఊపిరిపోయాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల ప్రచారంలో నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు భారీగా హాజరయ్యారు.

ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే ముప్పిడి విస్తృత ప్రచారం

తాళ్లపూడి, అక్టోబర్ 31, ప్రజాజ్యోతి న్యూస్ జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు దగ్గర పడడంతో కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలంలో కూటమి జోరు పెంచింది ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులతో సుడిగాలి పర్యటన చేశారు. జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులను కలుపుకుని ప్రతి గ్రామంలోనూ ఆయన పర్యటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు. ఎమ్మెల్యే రాకతో మండల వ్యాప్తంగా కూటమి పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నిండింది. మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జై టిడిపి నినాదాలతో హోరెత్తించారు. ఈ పర్యటనలో మండల టిడిపి నాయకులు, ఎంపిటిసి, జడ్పిటిసి అభ్యర్థులు, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారం..

దేవనకొండ మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ముఖ్య గమనిక రేపు అనగా 01/11/2026. ఆదివారం ఉదయం 7.గంటలకు. తెర్నకల్ గ్రామం లో ఎంపీటీసీ.-1ఎంపీటీసీ -2 పరిధి లో తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి ణతీ. షేక్ షాధిక మరియు ఎంపీపీ అభ్యర్థి ఈడిగ లక్ష్మి మండల కన్వీనర్ విజయ్ ల ఆధ్వర్యంలో డోర్ టూ డోర్ ఇంటింటా ప్రచారం చేయడం జరుగుతుంది కావున దేవనకొండ మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల ఎంపీటీసీ అభ్యర్థి లు మరియు కూటమి. బీజేపీ. జనసేన నాయకులు కార్యకర్తలు అభ్యర్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరడమైనది

ఇట్లు,
తెలుగుదేశం పార్టీ కార్యాలయం
దేవనకొండ మండలం.

మూడు పార్టీల్లో ఆందోళన?..

ఎవరిని ఆదరిస్తారు?..
ఎవరిని తిరస్కరిస్తారు?..
క్రాస్ ఓటింగ్ భయంతో అభ్యర్థులు!

వరరామచంద్రాపురం,అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి ప్రతినిధి) రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభంజనం, కనిపిస్తున్నప్పటికీ మండలంలో రాజకీయ సమీకరణాలు ఆశక్తిగా మారాయి. సునాయాసంగా గెలి చేస్థానాల్లో గట్టిపోటీ తప్పడం లేదు. అంతర్గతకలహాలు కొంప ముంచెట్లు కనిపిస్తు న్నాయి.కూటమి నాయకుల్లో విభేదాలు సరిచేస్తే ఫలితాలు మారేఅవకాశాలు లేకపోలేదు. కమ్యూనిస్టు పార్టీ, సి.పి.ఎం, ఒంటరి పోరులో దూసుకుపోతుంది. ఏజెన్సీ గ్రామాల్లో పార్టీసంస్థాగతంగా గట్టిపునాదులతో ఉంది. పైగా గెలవాలనే తపన ప్రతీ కార్యకర్తలలో కనిపిస్తుంది. కసిగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా గెలుపైకోసంనువ్వానేనా అనే రీతిలో ప్రచారం ముమ్మరం చేశారు. 7ఎం.పి.టి.సి,స్థానాలు ఉన్న వరరామచంద్రాపురంలో 4 స్థానాలు లక్ష్యంగా మూడు పార్టీలు గట్టిగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. జడ్పీ.టి.సి,కోసం ఎన్నడూలేని విధంగా 3 పార్టీలుగట్టిగా పోటీపడుతున్నారు. జడ్పీ. టి.సి, స్థానం గెలవడం కూటమికి, వై.ఎస్,ఆర్, పార్టీకి అవసరమే ఈ ముక్కోణపు పోటీలో ప్రస్తుతం ఎవరిగెలుపో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. క్రాస్ ఓటింగ్ కొంప ముంచెట్లు ఉంది. జడ్పీ. టి.డి, స్థానం కోసం కమ్యూనిస్టు పార్టీ గెలుపు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తుంది. గట్టి బలమైన అభ్యర్థి కారం సుజాత, నుబరిలోదింపి ఊహించని రీతిలో, అధికార పార్టీ కి(కూటమి) కి, వై.ఎస్.ఆర్, కాంగ్రెస్, పార్టీకి ముచ్చెమటలు పట్టిస్తుంది. జడ్పీ. టి.సి,కి ఓటు వేసిన ప్రతీ ఒక్కరూ, ఎం.పి.టి.సి, కి, ఓటువేస్తే, ఎవరి ఓటువారి వారి పార్టీకి ఓట్లు వేసుకుంటే, ఫలితాలు ఒకరకంగా ఉంటాయి. క్రాస్ ఓటింగ్, బంధువులు స్నేహితులు, ఈక్వేషన్స్ అనే తేడావస్తే ఫలితాలు, మరోరకంగామారేఅవకాశాలు ఉన్నాయి. ఇక్కడ అర్ధంకాని విషయం ఏంటంటే జడ్పీ.టి.సి, అభ్యర్థులకు మూడుపార్టీల అభ్యర్థులకు, తెలుగుదేశం పార్టీకి (కూటమి) సి.పి.ఎం,పార్టీ, వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీకి,ఒకే విధంగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఓటర్ నాడీ అంతసులువుగా అర్థమయ్యే పరిస్థితిలేదు. ఎవరిని ఆదరిస్తారు? ఎవరిని తిరస్కరిస్తారు?. అనే అంశాలపై లోతైన విశ్లేషణ అవసరం. పోటీచేసిన ప్రతీ జడ్పీ. టి.సి,అభ్యర్థులు గెలిచి తీరుతామని చెప్పడం విశేషం.

యర్రవరంలో జనసేన జోరు.. గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం

--కూటమి నాయకులు బస్సా ప్రసాద్,
మైరాల కనకారావు ఆధ్వర్యంలో ప్రచారం
--ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల్లో
కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్ధన...

కాకినాడ జిల్లా అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో కూటమి పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు బస్సా మహాలక్ష్మి ప్రసాద్, మైరాల కనకారావు ఆధ్వర్యంలో కొత్త యర్రవరం గ్రామంలో కూటమి అభ్యర్థిగా జనసేన తరపున పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థి గంగిరెడ్ల గనిలక్ష్మి మణికంఠ ఇంటింటా ప్రచారం చేపట్టారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అడుగడుగునా మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి గంగిరెడ్ల గనిలక్ష్మి మణికంఠ మాట్లాడుతూ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన సమన్వయ కర్త మేడిశెట్టి బాబీ, జనసేన మండల అధ్యక్షుడు పెంటకోట మోహన్ ఆశీస్సులతో, నాయకులు బస్సా ప్రసాద్, మైరాల కనకారావు సహకారంతో ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. తన ఎన్నికల గుర్తు గాజు గ్లాస్‌పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే జడ్పీటీసీ కూటమి అభ్యర్థి పైల సుభాష్ చంద్రబోస్‌కు కమలం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయని, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు తోట వెంకటేశ్వరరావు, సుంకర సురేష్, ఆకుల నాని, బండారు సూరిబాబు, ఉగ్గిన పండు, కోన సూరిబాబు, తోట హరి, కోసూరి శ్రీను,తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎటపాక టీడీపీలో సస్పెన్షన్ కలకలం!

బీఫారం వివాదంతో ఎటపాక టీడీపీలో రాజకీయ వేడి!
పార్టీ అభ్యర్థిత్వం దక్కకపోయినా బరిలో పాయం దేవి!
స్వతంత్ర అభ్యర్థికి మద్దతే సస్పెన్షన్‌కు కారణమా?
దశాబ్ద కాలంగా పార్టీకి సేవలు.. చివరకు సస్పెన్షన్ వేటు!
కార్యకర్తల అభిమానమే నా బలం.. ప్రజాసేవే నా లక్ష్యం పాయం దేవి
'నేడు నా పుట్టినరోజు కాదు.. చీకటి రోజు' అంటూ మువ్వా ఆవేదన!
'పాయం దేవిని గెలిపించి టీడీపీకి అంకితం చేస్తాం'
పార్టీ కోసం కుటుంబాన్ని సైతం పక్కనపెట్టాం.. మువ్వా భావోద్వేగం!
కార్యకర్తల కష్టానికి గుర్తింపు ఎక్కడ? దొంతు మంగేశ్వరరావు ప్రశ్న!
సస్పెన్షన్‌తో ఎటపాక టీడీపీలో ముదిరిన అంతర్గత విభేదాలు!

ఎటపాక, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):స్థానిక సంస్థల ఎన్నికల వేళ పోలవరం జిల్లా ఎటపాక మండల తెలుగుదేశం పార్టీలో అనూహ్య రాజకీయ సంక్షోభం తలెత్తింది. పార్టీ నిర్ణయాన్ని కాదని స్వతంత్ర జెడ్పీటీసీ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నారన్న కారణంతో పార్టీ సీనియర్ నాయకులు మువ్వా శ్రీనివాస్, దొంతు మంగేశ్వరరావులపై టీడీపీ అధిష్టానం సస్పెన్షన్ వేటు వేసింది. స్థానిక సంస్థల పోరు వేళ చోటుచేసుకున్న ఈ పరిణామం మండల రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

బీఫారం రగడ.. స్వతంత్ర పోరు

ఎటపాక మండల జెడ్పీటీసీ స్థానానికి టీడీపీ తరఫున పాయం దేవి తొలుత నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ బీఫారం తనకే దక్కుతుందని ఆశించినప్పటికీ, సమీకరణాల నేపథ్యంలో అధిష్టానం ఆమెకు మొండిచేయి చూపింది. మరోవైపు మాజీ జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి, అనంతరం జనసేన తీర్థం పుచ్చుకుని కూటమి అభ్యర్థిగా బీఫారం దక్కించుకున్నారు. అయితే నామినేషన్ పత్రాల్లో స్వతంత్ర అభ్యర్థిగా పేర్కొనడంతో ఆమెకు జనసేన పార్టీ గుర్తు రాలేదని సమాచారం. ఈ క్రమంలో కూటమి అభ్యర్థి ఉబ్బా సుస్మిత గెలుపునకు పనిచేయాలని పార్టీ శ్రేణులకు ఆదేశాలు అందాయి.

పాయం దేవి వెంటే సీనియర్లు

అధిష్టానం నిర్ణయంతో సంబంధం లేకుండా, గతంలో రెండు సార్లు ఎంపీటీసీగా పనిచేసి నియోజకవర్గంలో గట్టి పట్టు సాధించిన పాయం దేవి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు. స్థానిక పరిస్థితులు, పాయం దేవితో ఉన్న సాన్నిహిత్యం దృష్ట్యా సీనియర్ నేతలు మువ్వా శ్రీనివాస్, దొంతు మంగేశ్వరరావులు ఆమెకు బహిరంగంగా మద్దతు పలికారు. దీంతో అధిష్టానం వారిపై క్రమశిక్షణా చర్యల పేరిట సస్పెన్షన్ వేటు వేసింది.

పుట్టినరోజు నాడే వేటు.. మువ్వా కన్నీటి పర్యంతం

సస్పెన్షన్ అనంతరం మండల కేంద్రంలో శనివారం నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నేతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా వ్యక్తిగత జీవితాన్ని పణంగా పెట్టి పార్టీ బలోపేతానికి పనిచేస్తే దక్కిన బహుమానం ఇదా అని మువ్వా శ్రీనివాస్ కన్నీరుమున్నీరయ్యారు. "నేడు నా పుట్టినరోజు కాదు.. నా జీవితంలో అత్యంత చీకటి రోజు. నా కన్నతల్లి తర్వాత నాకు అంతటి స్థానం ఉన్నది టీడీపీకే. తల్లి నుంచి బిడ్డను ఎవరూ వేరు చేయలేరు. పార్టీతో నాకున్న బంధం శాశ్వతం. జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పాయం దేవిని భారీ మెజారిటీతో గెలిపించి, ఆ విజయాన్ని నా తల్లి లాంటి తెలుగుదేశం పార్టీకే అంకితం చేస్తాం" అని మువ్వా శ్రీనివాస్ ఉద్వేగంగా ప్రకటించారు.

కార్యకర్తల మనోభావాలు పట్టవా దొంతు మంగేశ్వరరావు

అనంతరం దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ.. స్థానిక నాయకులు, కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. పాయం దేవి విజయమే లక్ష్యంగా తామంతా పనిచేస్తామని తేల్చిచెప్పారు. టీడీపీ తమకు ఒక కన్ను అయితే, అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ మరో కన్ను లాంటి వారని, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా పార్టీ సిద్ధాంతాలకే కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.

కార్యకర్తల అభిమానమే నా బలం.. ప్రజాసేవే నా లక్ష్యం పాయం దేవి

పాయం దేవి మాట్లాడుతూ.. గతంలో రెండుసార్లు ఎంపీటీసీగా ప్రజలకు సేవలందించే అవకాశం కల్పించిన ఎటపాక మండల ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. టీడీపీ కార్యకర్తగా పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశానని, పార్టీ తరఫున జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేయాలని ఆశించానని తెలిపారు. అయితే అనూహ్య పరిణామాల నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలవాల్సి వచ్చిందన్నారు. తనకు అండగా నిలుస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తల అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనని, ప్రజల ఆశీస్సులతో జెడ్పీటీసీగా ఎన్నికై మండల అభివృద్ధికి కృషి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల కీలక ఘట్టంలో పార్టీ సీనియర్లపై సస్పెన్షన్ వేటు పడటం, వారు బహిరంగంగానే స్వతంత్ర అభ్యర్థికి మద్దతు ప్రకటించడం ఎటపాక మండల రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. కూటమి అభ్యర్థి గెలుపుపై ఈ పరిణామాలు ఎలాంటి ప్రభావం చూపుతాయోనన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా 349 ఓట్లు నమోదు

- రెండు రోజుల్లోనే ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ ఉద్యోగులు
- ఈ నెల 3వ తేదీ వరకు కొనసాగనున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:పొందూరు మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌కు ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత రెండు రోజులుగా కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో శనివారం నాటికి మొత్తం 349 ఓట్లు నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యప్రకాశ్ తెలిపారు.ఎన్నికల విధులకు హాజరుకానున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఈ నెల 3వ తేదీ వరకు గడువు ఉందని అధికారులు వెల్లడించారు. అర్హులైన ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఏరిగేరి గ్రామంలో వైఎస్సార్‌సీపీ ప్రచార హోరు!

:- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన ఎంపీటీసీ, అభ్యర్థి,వైసీపీ నాయకులు

కౌతాళం,అక్టోబర్ 31 ప్రజాజ్యోతి కౌతాళం మండలం ఏరిగేరి గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి ఆదేశాలు మేరకు,వైసీపీ సీనియర్ నాయకులు నీలకంఠ రెడ్డి ఆధ్వర్యంలో మరియు మాజీ సర్పంచ్ గోవింద్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా గ్రామంలో సాగింది.స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుతో బరిలో నిలిచిన ఎంపీటీసీ అభ్యర్థి కురువ సరోజ శనివారం రోజున విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,వివిధ విభాగాల ప్రతినిధులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేగేశ్వరపురం ఎంపీటీసీ-2లో ప్రచారంలో దూసుకుపోతున్న జయ వరలక్ష్మి

తాళ్లపూడి, అక్టోబర్ 31, ప్రజాజ్యోతి న్యూస్ తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ఎంపీటీసీ-2 స్థానంలో కూటమి తరపున బీజేపీ పార్టీ నుండి పోటీ చేస్తున్న ఇందుగుల జయ వరలక్ష్మి బరిలో నిలిచి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు.గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుస్తూ తనకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇస్తున్నారు. మహిళా అభ్యర్థిగా మహిళా సంక్షేమం, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఓటర్లకు వివరిస్తున్నారు. కాగా వరలక్ష్మి భర్త రామకృష్ణ బీజేపీ మండల అధ్యక్షుడిగా పార్టీకి విశేష సేవలు అందిస్తుండటం, కుటుంబం మొత్తం పార్టీకి అంకితభావంతో పనిచేయడం ఆమెకు కలిసివచ్చే అంశంగా మారింది.ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కైగాల శ్రీనివాస్, జనసేన నాయకులు తైలం పోసారావు, తైలం బాబ్జి,తోరం పోసి బాబు తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయ వరలక్ష్మి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు

తాళ్లపూడి ఎంపీటీసీ-2లో ప్రచారంలో దూకుడు పెంచిన రెబల్ అభ్యర్థి హేమాంబిక

తాళ్లపూడి, అక్టోబర్ 31, ప్రజాజ్యోతి న్యూస్ మండల కేంద్రమైన తాళ్లపూడి ఎంపీటీసీ-2 స్థానంలో ఎన్నికల వేడి రాజుకుంది. జనసేన పార్టీ టికెట్ ను బలంగా ఆశించినప్పటికీ టికెట్ దక్కకపోవడంతో నరాలశెట్టి హేమాంబిక ఏమాత్రం నిరాశ చెందకుండా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి ప్రచారంలో సంచలనం సృష్టిస్తున్నారు.సొంత పార్టీ టికెట్ నిరాకరించినా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్న ఆమెకు స్థానిక యువత మహిళలు పెద్ద ఎత్తున మద్దతుగా నిలుస్తున్నారు. మహిళా అభ్యర్థిగా బరిలో ఉండటంతో మహిళా ఓటర్లు ఆమెకు అండగా నిలుస్తున్నారు.ఎన్నికల అధికారులు ఆమెకు బ్యాట్ గుర్తును కేటాయించారు. బ్యాట్ గుర్తుతో ఆమె ప్రచారం మరింత ఉధృతం చేస్తున్నారు. బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఓటరును పేరుపేరునా కలుస్తూ అభ్యర్థిస్తున్నారు.తనను గెలిపిస్తే ఎంపీటీసీ పరిధిలోని ప్రతి గ్రామ అభివృద్ధికి మహిళా సంక్షేమానికి, యువత ఉపాధి అవకాశాలకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇస్తూ ప్రచారం సాగిస్తున్నారు

బాపురం గ్రామంలో గుర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ప్రచారం.

కౌతాళం,అక్టోబర్ 31 ప్రజా జ్యోతి కౌతాళం మండల పరిధిలోని బాపురం గ్రామంలో శనివారం రోజున ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి ఆదేశాలు మేరకు గురునాథరెడ్డి ఆధ్వర్యంలో శివయ్య టెంపుల్,ఆంజనేయ స్వామి టెంపుల్, బసవేశ్వర టెంపుల్ నందు పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా బలపరిచిన గురునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి సీనియర్ నాయకులు అయ్యప్ప రెడ్డి,దేవ రెడ్డి, ఫర్టిలైజర్ రాఘవరెడ్డి,కుబేర్ రెడ్డి, మంచాల నరసింహ రెడ్డి,నాగభూషణ్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, నర్సిరెడ్డి, జైపాల్,నాగప్ప, మల్లేశ్వరరావు,ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలను కలుసుకుంటూ ఎన్నికల ప్రచారం సాగించారు.ఈ సందర్భంగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నలు లేవనెత్తారు.స్థానిక సమస్యలు,ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి.ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బోదపల్లి గ్రామంలో దూసుకుపోతున్న వైసీపీ జెండా.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి. ఎంపీటీసీ అభ్యర్థి కె. లక్ష్మిదేవి.

కళ్యాణదుర్గం ప్రతినిధి శివ:- అక్టోబర్ 31,2026(ప్రజా జ్యోతి న్యూస్). ఎనుముల దొడ్డి పంచాయితీ (1) పరిధిలో బోధపల్లి గ్రామంలో ప్రచారం ఊరునందుకున్న వైసీపీ జెండా, రుద్రంపల్లి ఎంపీటీసీ అభ్యర్థి కె.లక్ష్మీదేవి హనుమంత రాయుడు ఆధ్వర్యంలో బోదపల్లి గ్రామంలో ఊపందుకున్న వైసిపి జెండా ప్రచార హోరు కొనసాగుతోంది.ప్రతి పల్లెలోనూ ప్రజలను నేరుగా కలుస్తూ,వారి ఆదరాభిమానాలను స్వీకరిస్తూ వైసీపీ అభ్యర్థి అభ్యర్థి మాజీ ఎంపి.తలారి రంగయ్య గారి ఆశీస్సులు, మార్గదర్శకత్వంలో,నిరంతర శ్రమ,పట్టుదలతో పార్టీ శ్రేణులంతా ఒక్కటై అభ్యర్థి విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.ఈ ఎన్నికల్లో వైసీపీ పార్టీ బలాన్ని ఛాటుతూ,అభివృద్ధి పథంలో ఎనుముల దొడ్డి పంచాయతీ (1) ను మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తూ మందుకెళ్తున్నరు.ఈ ప్రచారంలో భాగంగా ఎంపీటీసీ.అభ్యర్థి కె.లక్ష్మీదేవి ఓటర్లకు వివరిస్తూ,మన జెడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి.శ్రీదేవి సుదర్శన్ రెడ్డి విజయమే మన లక్ష్యంగా,మన ఐక్యతే మన బలంగా మన ఫ్యాన్ గుర్తే మన విజయ సంకేతం అంటూ పర్చారాన్ని ఉత్సాహంగా జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,గ్రామ నాయకులు,యూత్,మహిళా సభ్యులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి... నాయకురాలుగా కాదు మీ సేవకురాలుగా పనిచేసా గూడలి రేవతి....

ఎన్నికల ప్రచారంలో తెలుగు తమ్ముళ్ల జోష్...

ముత్తుకూరు, అక్టోబర్, 31 (ప్రజా జ్యోతి) కృష్ణపట్నం ఎంపీటీసీ స్థానం బిట్-1 తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న గూడలి రేవతి జరగనున్న ఎంపీటీసీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే నాయకురాలుగా కాకుండా మీ సేవకురాలిగా పనిచేస్తానని అఖండ మెజారిటీతో తనను గెలిపించాలని ఓటర్లకు విన్నవించింది. శనివారం సాయంత్రం సెగ్మెంట్ వన్ పరిధిలోని గ్గొల్ల వీధి, కరణాల వీధి, గిరిజన కాలనీలో ఇంటింటా ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు, ప్రచారంలో భాగంగా స్థానిక టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ, పసుపులేటి గోవిందయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు, కారంచేటి శివరాం ప్రసాద్ శర్మ, సొసైటీ డైరెక్టర్ గూడలి మధుసూదన్ రావు శర్మ, కరణాల వీధి టిడిపి నాయకులు తొండమనాటి వెంకటాద్రి, తొండమనాటి పుల్లయ్య, అధికార పార్టీ కార్యకర్తలు అభ్యర్థి కుటుంబ సభ్యులు పై కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రేవతిని మీ ఇంటి బిడ్డగా భావించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి మంచిని గెలిపించాలని నాయకులు, కుటుంబ సభ్యులు ఓటర్లను కోరారు, ఓటర్లకు కరపత్రాలు అందజేసి బ్యాలెట్ నమూనా పేపర్లను పంపిణీ చేశారు, తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆశీస్సులతో కృష్ణపట్నం బిట్ -1 ఎంపీటీసీ స్థానానికి పోటీ చేస్తున్నానని తనను ఆదరించి గెలిపించాలంటూ అభ్యర్థి ఓటర్లకు విజ్ఞప్తి చేసింది, పలువురు మహిళా ఓటర్లు అభ్యర్థి రేవతిని ఎన్నికల్లో విజయం సాధిస్తావని ఆశీర్వదించారు ఎన్నికలు గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో గ్రామంలో టిడిపి ఎన్నికల ప్రచారం జోరుగాముందుకు సాగుతుంది,జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ అభిమానులు జోష్ పెంచారు,ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పెద్దపాలెం సురేష్. రాజయ్య, హరి, గాడి మేని సుబ్రహ్మణ్యం, మక్కి మహేష్,సుబ్బయ్య, గూడలి ఉమా శంకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు

నంజాపురంలో మోగిన ఫ్యాన్ నినాదం

మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు అవకాశం కల్పించండి
- జడ్పీటీసీ అభ్యర్థి పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి.
కూటమి కుట్రలను తిప్పికొట్టండి...ఫ్యాన్ కు పట్టం కట్టండి.
నంజాపురంలో దూసుకుపోతున్న వైసీపీ ప్రచార రథం.
జెడ్పిటిసి,ఎంపిటిసి అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు.

కళ్యాణదుర్గం ప్రతినిధి శివ :-అక్టోబర్ 31, 2026, (ప్రజా జ్యోతి న్యూస్). బ్రహ్మసముద్రం మండలం నంజాపురం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది.వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి దీవెనలతో,కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ ఎంపీ డా.తలారి రంగయ్య ఆశీస్సులతో బ్రహ్మసముద్రం మండల జడ్పీటీసీ అభ్యర్థి పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు,ఎంపీటీసీ అభ్యర్థి శంకర్ రెడ్డి గారు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారానికి భారీ ఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలివచ్చారు. ప్రతి ఇంట్లోనూ వైసీపీ అభ్యర్థులకు అపూర్వ స్పందన లభించింది.ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, జగనన్న హయాంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందాయని, అమ్మఒడి విద్యా దీవెన, వసతి దీవెన, ఆసరా, చేయూత, రైతు భరోసా లాంటి పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చాక సూపర్ సిక్స్ హామీలను మరిచి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపిస్తే బ్రహ్మసముద్రం మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపేలా ప్రచారం సాగుతోందని తెలిపారు. అదేవిధంగా ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ,స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి జడ్పీటీసీ అభ్యర్థి పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ అభ్యర్థి శంకర్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించి బ్రహ్మసముద్రం మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు, యూత్ నాయకులు, మహిళా విభాగం, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి కొనసాగాలంటే కూటమిని గెలిపించాలి

: టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య
:-బదినేహాళ్, కుంటాహాల్‌లో కూటమి అభ్యర్థుల జోరుగా ఎన్నికల ప్రచారం
:-గ్రామాభివృద్ధే కూటమి లక్ష్యం.. ఓటు వేసి ఆశీర్వదించండి

కౌతాళం, అక్టోబర్ 31 ప్రజా జ్యోతి మంత్రాలయం నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగాలంటే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి" అని జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా కౌతాళం మండలం బదినేహాళ్, కుంటనహాల్ గ్రామాల్లో కూటమి నాయకులు శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బదినేహాల్ గ్రామ జనసేన ఎంపీటీసీ అభ్యర్థి ఎమ్.అరుణ (గాజు గ్లాసు గుర్తు), రౌదురు టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి జోల్లే ఖాజా (సైకిల్ గుర్తు), మండల జడ్పీటీసీ అభ్యర్థి చూడి ఉలిగయ్య (సైకిల్ గుర్తు)లకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నియోజకవర్గ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి సహకారంతో రాబోయే రోజుల్లో గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు,టీబీపీ చైర్మన్ టిప్పుసుల్తాన్, యువ నాయకులు సతీష్ నాయుడు, మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు,జనసేన నాయకులు రామాంజినేయులు,చిన్న,బీజేపీ నాయకులు రమేష్,టీడీపీ నాయకులు నరసింహ, వీరేష్, ఈరన్న, మారెప్ప,కర్రె బసన గౌడ్,దొడ్డ బసన గౌడ్, మాణిక్ భాష,నవీన్ గౌడ్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

పసుపుమయమైన కృష్ణవరం.. కూటమి శ్రేణుల్లో ఎన్నికల జోష్!

--కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రోడ్‌షో
--జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ అభ్యర్థులు తోట రవి, అల్లు ఉదయశ్రీ విజయ్ కుమార్, దుర్గారావులను భారీ మెజారిటీతో గెలిపించండి..
--కృష్ణవరం పంచాయతీ కూటమి అభ్యర్థిగా బొదిరెడ్ల సుబ్బారావు పేరును ప్రకటించిన ఎమ్మెల్యే నెహ్రూ

కాకినాడ జిల్లా అక్టోబర్ 31(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో కృష్ణవరం గ్రామం పసుపుమయంగా మారింది. కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిర్వహించిన రోడ్‌షోకు గ్రామ ప్రజలు, కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుడు బొదిరెడ్ల సుబ్బారావు పేరును కృష్ణవరం పంచాయతీ కూటమి అభ్యర్థిగా ఎమ్మెల్యే ప్రకటించారు. రోడ్‌షోలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు మహిళలు, రైతులు, యువత, పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా వెనుకబడిందని విమర్శించారు. అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను సైతం కల్పించలేకపోయిందని ఆరోపించారు. వైసీపీ పాలనలో రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, గ్రామీణ మౌలిక సదుపాయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రజలపై పన్నులు, అప్పుల భారం పెంచి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాత్రం గత పాలనలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభిస్తూ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ప్రజలు గత పాలనకు, ప్రస్తుత పాలనకు మధ్య ఉన్న తేడాను గమనించి అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు. జడ్పీటీసీ అభ్యర్థి తోట రవి, ఎంపీపీ అభ్యర్థి అల్లు వెంకటదుర్గ ఉదయశ్రీ విజయ్ కుమార్, ఎంపీటీసీ అభ్యర్థి నక్కిన దుర్గారావులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే నెహ్రూ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, మండల టీడీపీ అధ్యక్షులు వీరంరెడ్డి కాశీబాబు, యడాలి రాంబాబు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి చేసిన అభివృద్ధి....

ప్రజలు మమ్మల్ని గెలిపిస్తారు .... వైసిపి నాయకులు
:-మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు శనివారం రోజున జోరుగా సాగుతున్న ప్రచారం....
:-ఫ్యాన్ గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రజలకు విన్నవించుకున్నా వైసిపి నాయకులు, కార్యకర్తలు...



కౌతాళం, అక్టోబర్ 31 ప్రజా జ్యోతి కౌతాళం మండలంలోని కుంబలనూరు క్యాంప్ 1,2 గ్రామంలో మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో చూడి యాశీకోబ ఎంపిటిసి అభ్యర్థి, జడ్పిటిసి అభ్యర్థి ఉప్పరహాల్ కురువ పెద్ద లింగన్న తరపున శనివారం రోజున ముమ్మరంగా ప్రచారం చేశామని వైసిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి చేసిన అభివృద్ధి ప్రజలు మమ్మల్ని గెలిపిస్తారని అన్నారు.ప్రజలు కూడా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. నిరంతరం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటారని,ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అండగా ఉంటారని వైసిపి నాయకులు తెలిపారు.ప్రజలందరూ ఎంపిటిసి అభ్యర్థి చూడి యాశీకోబ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గ్రామ ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వైసిపి నాయకులు విజ్ఞప్తి చేశారు.అనంతరం గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కత్తిపూడిలో కంచిబోయిన శ్రీను, గాబు పావని శివకు మద్దతుగా విస్తృత ప్రచారం

--ఏపీఆర్డీసీ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం..ప్రజలతో మమేకం

కాకినాడ జిల్లా అక్టోబర్ 31(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో స్థానిక ఎన్నికల ప్రచారం జోరందుకుంది. కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచిబోయిన శ్రీను, ఎంపీటీసీ-3 కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాబు పావని శివకు మద్దతుగా ఏపీఆర్డీసీ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో గ్రామంలో విస్తృతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్నా శివ స్థానిక నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలోని పలు వీధుల్లో పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఎంపీటీసీ-3 అభ్యర్థి గాబు పావని శివను ప్రజలకు పరిచయం చేస్తూ, ఆమెకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి స్థానిక సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో ప్రచారం నిర్వహించారు. గాబు పావని శివ ప్రజలను నేరుగా కలుసుకుంటూ తన అభ్యర్థిత్వాన్ని వివరించి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రచారంలో మహిళలు, యువత, పెద్దలు పాల్గొని స్థానిక సమస్యలను ప్రస్తావించారు.

రాష్ట్ర వైసిపి మహిళా విభాగం ఎన్నికల ప్రచారం

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ పూజిత రెడ్డి విజ్ఞప్తి.

ముత్తుకూరు, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఎన్నికల ప్రచారాన్ని మండలంలో నిర్వహించింది. పెద్ద ఎత్తున మహిళలు హాజరై ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం చేశారు. నారికేళ్ళపల్లి ఎంపీటీసీ స్థానం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డిని ఓటర్లు గెలిపించాలంటూ శనివారం సాయంత్రం రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.డమ్మాయిపాలెం కేంద్రంగా ప్రచారం జరిగింది .ఆమె వెంట రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి లతా రెడ్డి, మాజీ సర్పంచ్ మెట్టా వింధ్యా రెడ్డి, మాజీ ఎంపీపీ సుగుణ, జడ్పిటిసి అభ్యర్థి పరిమళ, ఉన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో మెట్టా విష్ణువర్ధన్ రెడ్డిని గెలిపించి మండల పీఠంపై కూర్చో పెట్టాలని ప్రజలను కోరారు. కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం విస్తృతంగా చేశారు. ఈ ప్రచారానికి విశేషంగా స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాముల శ్రీనివాసులు, సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, మహిళా నాయకులు కృష్ణవేణి , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మూడో సెగ్మెంట్ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా.. పి. దాదు

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

కంబదూరు అక్టోబర్:31(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కంబదూరు-3వ సెగ్మెంట్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి పి. దాదు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శనివారం కంబదూరు గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా పి. దాదు మాట్లాడుతూ.. ఎంపీటీసీగా తనను గెలిపిస్తే మూడో సెగ్మెంట్ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తానని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచానని, తనకు ఒక అవకాశం కల్పించాలని కోరారు.రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పసుపు సైన్యంతో దద్దరిల్లిన శెట్టూరు

- వైసీపీకి దిమ్మతిరిగే షాక్.

వైసీపీ కాదు అది గొడ్డలి పార్టీ ఎమ్మెల్యే అమిలినేని ఫైర్.

గొడ్డలి పార్టీ వైసీపీకి ఓటేయొద్దు - అభివృద్ధికి సైకిల్ కే ఓటేయండి.

2028 నాటికి 140 చెరువులకు నీరు అందిస్తా.

కళ్యాణదుర్గం ప్రతినిధి శివ:- అక్టోబర్ 31,2026,(ప్రజా జ్యోతి న్యూస్). శెట్టూరు మండలం పసుపు సైనికుల నినాదాలతో దద్దరిల్లింది.కూటమి జెడ్పీటీసీ అభ్యర్థి ఉరాల రాజేశ్వరి,12 మంది ఎంపీటీసీ అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేపట్టిన భారీ రోడ్ షో కు జనం పోటెత్తారు. సాయిబాబా ఆలయం నుంచి ప్రారంభమైన రోడ్ షో లో అడుగడుగునా తెలుగు తమ్ముళ్లు పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ వైసీపీ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.వైసీపీ పార్టీ కాదు,అది నిజంగానే గొడ్డలి పార్టీ.ప్రజల మధ్య చిచ్చులు పెట్టి,కులాల మధ్య గొడవలు సృష్టించడమే వాళ్ల పని. శెట్టూరులో కూడా మాదిగలు, మాలలు అంటూ విడగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తోంది గొడ్డలి పార్టీ.అలాంటి వారి మాటలు ఎవరూ నమ్మొద్దు అని పిలుపునిచ్చారు.వైసీపీ నాయకులు అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ గా మారారని,వారికి మళ్ళీ ఓటేస్తే అభివృద్ధి ఆగిపోతుందని హెచ్చరించారు. 2018లో టీడీపీ హయాంలో భూమి పూజ చేసిన ప్రాజెక్టులకు 2019 తర్వాత వైసీపీ ప్రభుత్వం కనీసం పరిహారం ఇవ్వకుండా,ఒక్క గంప మట్టి కూడా తీయకుండా దోచుకుని వెళ్లిందని మండిపడ్డారు. రైతు సంక్షేమం విషయంలో ప్రధాని మోడీ,సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తున్నారని,రైతులను ఆదుకునే నాయకుడు చంద్రబాబే అని అన్నారు.శెట్టూరులో ముస్లింలకు కేటాయించిన స్థలంలో వైసీపీ నాసిరకం సచివాలయం కట్టిందని,ఎన్నికల తర్వాత ఆర్డీఓ తో మాట్లాడి ముస్లిం సోదరులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. యాటకల్లులో ఆగిపోయిన వాల్మీకి కళ్యాణ మండపాన్ని తన సొంత నిధులు రూ.15 లక్షలు,ఎంపీ నిధులు రూ.25 లక్షలతో పూర్తి చేసినట్లు తెలిపారు. కళ్యాణదుర్గం గడ్డపైకి కృష్ణా జలాలు తీసుకురావడానికి తమ సంస్థ రూ.9 నుంచి 10 కోట్లు ఖర్చు చేసిందని,2028 నాటికి నియోజకవర్గంలోని 140 చెరువులను నింపి ఈ ప్రాంతాన్ని మరో కోనసీమలా మారుస్తామని చెప్పారు.అదే విధంగా మాదిగలు,మాలలు అందరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచేవాళ్లమే.చిచ్చుపెట్టే వారి మాటలు వినకండి.అంబేద్కర్ సాక్షిగా చెబుతున్నా,జనవరిలో కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేసి 6 నెలల్లో పూర్తి చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల అభివృద్ధికి సహకరించాలని, జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను సైకిల్ గుర్తుపై అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కూనవరంలో కూటమి అభ్యర్థుల ఇంటింటి ప్రచార హోరు!

సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు సంక్షేమ ఫలాలు.. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే!

జడ్పీటీసీ అభ్యర్థి పాయం వెంకయ్య, ఎంపీటీసీ అభ్యర్థి కొయ్యల

కనకలక్ష్మి ప్రసన్నకు మద్దతుగా టీడీపీ మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

కూనవరం: అక్టోబర్ 31. (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు) రంపచోడవరం నియోజకవర్గం కూనవరం గ్రామంలో కూటమి బలపరిచిన జడ్పీటీసీ అభ్యర్థి పాయం వెంకయ్య, కూనవరం-1 ఎంపీటీసీ అభ్యర్థి కొయ్యల కనకలక్ష్మి ప్రసన్న విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. కూనవరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు, అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారంలో భాగంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు, ఇళ్ల నిర్మాణం, భూములకు పరిహారం వంటి అంశాలపై కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించారు. నిర్వాసిత కుటుంబాలతో పాటు వ్యవసాయ భూములకు కూడా ప్యాకేజీలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేసిందని ప్రచారంలో వెల్లడించారు.జడ్పీటీసీ అభ్యర్థి పాయం వెంకయ్య, ఎంపీటీసీ అభ్యర్థి కొయ్యల కనకలక్ష్మి ప్రసన్నలను అత్యధిక మెజార్టీతో గెలిపించి కూటమి అభివృద్ధి పాలనకు మద్దతు తెలపాలని నాయకులు ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎచ్చురవి, కో-ఆప్షన్ సభ్యుడు ఎండి షరీఫ్, మాజీ మండల అధ్యక్షుడు బరపాటి ప్రకాష్, కూనవరం బూత్ ఇంచార్జ్ ఎచ్చు రాము, జనసేన పార్టీ ప్రతినిధి, మాజీ సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికపై రంపంతో దాడి చేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షించాలి

: ఎమ్మార్పీఎస్ డిమాండ్

:-ప్రభుత్వ పాఠశాలల్లో భద్రత కరువైంది..

వెంటనే సీసీ కెమెరాలు, కరెంట్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి!

కౌతాళం, అక్టోబర్ 31 ప్రజా జ్యోతి ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న గోపిక అనే విద్యార్థినిపై కట్టెలు కోసే రంపంతో దాడి చేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్రంగా డిమాండ్ చేశారు. ఈ మేరకు కౌతాలం మండల ఎమ్మార్పీఎస్ బృందం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది.

పట్టపగలే ఘోరం స్కూల్ గదిలోకి చొరబడి దాడి!

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కౌతాలం మండల సహాయ కార్యదర్శి ఉప్పరహాళ్ చంద్రశేఖర్, మాజీ అధ్యక్షులు రాజబాబు, మండల ఉపాధ్యక్షులు ఎరిగేరి వీరేశ్ మాదిగ, బదినేహాళ్ చిన్న మాట్లాడుతూ సమాజం తలదించుకునేలా ఈ ఘటన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలు 11 గంటల సమయంలో, పాఠశాల నడుస్తుండగానే ఉన్మాది కట్టెలు కోసే రంపం మిషన్‌తో నేరుగా క్లాస్‌రూమ్‌లోకి చొరబడటం భద్రతా వైఫల్యానికి నిదర్శనమన్నారు.

తీవ్ర గాయాలపాలైన విద్యార్థినిలు:

ఈ దాడిలో గోపిక అనే అమ్మాయి చేయి పూర్తిగా తెగిపోవడంతో పాటు, ముఖంపై తీవ్ర గాయాలయ్యాయని నాయకులు పేర్కొన్నారు. అలాగే సదరు విద్యార్థినిని కాపాడేందుకు అడ్డువచ్చిన మరో బాలికపై కూడా సదరు ఉన్మాది దాడి చేసి పారిపోయాడని, ఇలాంటి క్రూరమైన చర్యకు పాల్పడిన నిందితుడిని చట్టపరంగా కఠినమైన శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు.

పాఠశాలల్లో భద్రత పెంచాలి పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేయాలి:

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎమ్మార్పీఎస్ బృందం ప్రభుత్వాన్ని కోరింది. ప్రతి స్కూల్‌లోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని స్థానిక పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేయాలని, పాఠశాలల చుట్టూ రక్షణగా కరెంట్ ఫెన్సింగ్ నిర్మించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు.

నిర్వాసితుల పక్షాన పోరాడేది సి.పి.ఎం,పార్టీ!..

ఓట్లువేసి ఆశీర్వదించండి!..

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి!..

రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు!..

వరరామచంద్రాపురంఅక్టోబర్ 31 (ప్రజాజ్యోతి ప్రతినిధి) పోలవరం, నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, గిరిజనుల హక్కులు, పోడు భూములకు పట్టాలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైకపార్టీ సీ.పీ.ఎం, పార్టీని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీ.పీ.ఎం, బలపరిచిన జడ్పీ. టీ.సీ,ఎం.పీ.టీ.సీ, అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. శనివారం వి.ఆర్.పురం మండలంలో సీ.పీ.ఎం,పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఓటర్లను కలుసుకుని, వారి సమస్యలను తెలుసుకున్నారు. పార్టీ ఎన్నికల గుర్తుతో కూడిన కర పత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పోలవరం పరిహారం, పోడు భూముల పట్టాలు, మారుమూల గ్రామాలకు రహదారులు, తాగునీరు, సాగునీరు, పాఠశాలలు, అంగన్వాడీ భవనాలు, విద్యుత్ వంటిసమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. ఈ సమస్యల పై సీ.పీ.ఎం, పార్టీ, ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోందని తెలిపారు. విలీన మండలాల్లో ప్రతిఏడాది ముంపు సమస్యలు తలెత్తుతున్నా నిర్వాసితులకు ఆర్ "అండ్"ఆర్ ప్యాకేజీ, పునరావాస సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. గత 15ఏళ్లుగా పోలవరం నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలని సీ.పీ.ఎం, పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తోందన్నారు. చట్టసభల్లో ప్రజా సమస్యల పై గళం వినిపించాలన్నా, గ్రామాల్లో మౌలిక వసతులు సాధించాలన్నా సీ.పీ. ఎం, పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఓట్లకోసం డబ్బు ఆశచూపే పార్టీల మాటలు నమ్మవద్దని, పన్నుల భారంతో సామాన్య ప్రజలను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్న పాలకుల విధానాలను వ్యతిరేకించాలని కోరారు. మండలంలోని చొప్పల్లి మీదుగా రామవరం, వడ్డిగూడెం, వి.ఆర్.పురం, రాజుపేట రేఖపల్లి ప్రాంతాల్లో ఎర్రజెండాలతో భారీర్యాలీ నిర్వహిస్తూ ప్రచారం కొనసాగించారు.రామవరం, వడ్డిగూడెం రేఖపల్లిలో జరిగిన సభల్లో శ్రీనివాసరావు మాట్లాడుతూ రామవరం పంచాయతీ పరిధిలోని, రామవరం పాడు గ్రామంలో 104 కుటుంబాలను పోలవరం, సర్వే విషయంలో ప్రభుత్వం ఒక వైపు సర్వేచేసి మరోవైపు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఈ సమస్యపై సీ.పీ.ఎం,పార్టీ అనేక ఉద్యమాలు చేసినా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. రేఖపల్లి, అన్నవరం,శుద్ధిగూడెం, ఉమ్మడివరం, ఎస్సీ కాలనీ, గొల్లగూడెం,గ్రామాల్లో తక్షణమే పోలవరం సర్వే నిర్వహించి నిర్వాసితులకు ఆర్ "అండ్" ఆర్ ప్యాకేజీ అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం పోరాడే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సీ.ఐ.టీ.యూ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏవీ నాగేశ్వరరావు, మాట్లాడుతూ ఉపాధి హామీ,అంగన్వాడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీ.పీ.ఎం,పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, సీ.పీ.ఎం,పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి కారం సుజాత, ఎం.పీ.టీ.సీ అభ్యర్థులు చిన్నమట్టపల్లి,సున్నం రాజులు, రామవరం కారం సుందరయ్య, శ్రీరామగిరి ఎం.పీ.టీ.సీ, పులి సంతోష్ కుమార్,ములకపల్లి సొంది నాగమణి, రేఖపల్లి చింతకాయల రజిని,వడ్డిగూడెం పూసం రవివర్మ, జీడిగుప్ప ఎంపీటీసీ కొనాలా శేషమ్మ, సీ.పీ.ఎం,పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యుడు పంకు సత్తిబాబు,మండల కమిటీ సభ్యులు కారం సత్తిబాబు, వడ్లది రమేష్,పోడియం శ్రీరామ్మూర్తి,తుర్రం బాబురావు, చీరపు తాతబాబురెడ్డి,చిక్కాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

జడ్పిటిసి అభ్యర్థి ఉలిగయ్య

గెలుపు ఎవరు ఆపలేరు.... తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్

:-టిడిపి పార్టీ పెట్టినప్పుడు నుండి టిడిపి జెండా పెట్టిన ఏకైక నాయకుడు ఉలిగయ్య....

:-జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఉల్లిగయ్య కు ఇవ్వాలని చంద్రబాబు నాయుడుకు,నారా లోకేష్ నాయుడుకు విజ్ఞప్తి చేసిన అడివప్ప గౌడ్....

కౌతాళం,అక్టోబర్ 31 ప్రజా జ్యోతి మండలంలోని వల్లూరు గ్రామంలో శనివారం రోజున టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, జడ్పిటిసి అభ్యర్థి ఉలిగయ్య తరపున తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి, టిడిపి సీనియర్ నాయకులు అడివప్ప గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి, టిడిపి సీనియర్ నాయకులు అడివప్ప గౌడ్ మాట్లాడుతూ టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, జెడ్పిటిసి అభ్యర్థి ఉలిగయ్య గెలుపు మండలంలో ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ఎందుకంటే దాదాపు తెలుగుదేశం పార్టీ నుండి ఇప్పటివరకు ఒకే జెండా పట్టుకున్న ఏకైక నాయకుడు ఉలిగయ్య అని అడివప్ప గౌడ్ కొనియాడారు. మండలంలో ఉల్లిగయ్య ను గెలిపించాలని ప్రజలు కంకణం కట్టుకున్నారని తెలిపారు. ఇప్పటికే జడ్పిటిసి ఉల్లిగయ్య గెలిచినట్టేనని తెలిపారు. పార్టీ అధిష్టానం ఏమి ఆలోచించకుండా ఉల్లిగయ్య ను జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఇవ్వాలని అడివప్ప గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ప్రచారానికి వెళుతుంటే ప్రజలు బ్రహ్మరథం పెడుతున్నారని అన్నారు. కాబట్టి మండలంలో ప్రజలందరూ జడ్పిటిసి కు, ఒక ఓటు, ఎంపిటిసి కు ఒక ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సిద్ధప్ప, యువ నాయకులు సతీష్ నాయుడు, లక్కే గోవిందు,ఆది బసవరాజ్ గౌడ మరియు తెలుగు తమ్ముళ్లు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి...
అత్యధిక మెజారిటీతో గెలిపించండి

- జోరుగా నాల్గవ ఎంపీటీసీ అభ్యర్థి

గుడ్ల మోహన్ ఎన్నికల ప్రచారం

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పొందూరు మండలం లక్ష్మిపేట గ్రామంలో 4వ ఎంపీటీసీ అభ్యర్థి గుడ్ల మోహన్ జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పార్టీ తరుపున పోటీ చేస్తున్న తనకు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వానికి ప్రస్తుత టిడిపి ప్రభుత్వానికి మధ్యగల వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు.ప్రచార కార్యక్రమంలో వైయస్సార్సీపి పార్టీ నాయకులు పప్పల రమణమూర్తి (మున్నా), మజ్జి గోపాలకృష్ణ, మొకర శంకర్రావు, నూకరాజు, పోలాకి నాగభూషణ్, వీరితోపాటు వైయస్సార్సీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

భూసేకరణ భూముల వివరాలు
భూ భారతి రికార్డుల్లో నమోదు చేయాలి

కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ నాగర్ కర్నూల్ జిల్లా లో నీటిపారుదల శాఖ అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలుసాగునీటి ప్రాజెక్టులు, ప్రధాన కాలువల కోసం సేకరించిన భూముల వివరాలు నమోదు చేయాలి భూ భారతి పోర్టల్‌తో పాటు రెవెన్యూ రికార్డుల్లోనూ నమోదు తప్పనిసరి సంబంధిత మండలాల తహసీల్దార్లతో సమన్వయం చేసుకోవాలని సూచనజిల్లాలో 75 గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియ ఇప్పటివరకు 15 గ్రామాల్లో పూర్తయిన రీ-సర్వే పనులు నీటిపారుదల శాఖకు బదిలీ చేసిన భూములను ప్రభుత్వ భూములుగా గుర్తించాలి రీ-సర్వేలో సేకరించిన భూముల వివరాలు పక్కాగా నమోదు చేయాలి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి కలెక్టరేట్‌లో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య, భూసేకరణ ప్రత్యేక అధికారి అరుణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఎంపీడీవో చేతులు మీదుగా ఎన్నికల ధ్రువీకరణ పత్రం అందుకున్న వల్లూరు ఎంపీటీసీ వడ్డే రత్నమ్మ

కౌతాళం అక్టోబర్ 31 ప్రజా జ్యోతి కౌతాళం మండల పరిధిలోని వల్లూరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ అభ్యర్థి వడ్డే రత్నమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం రోజున ఎంపీడీవో స్వర్ణలత చేతులు మీదుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులు రిటర్నింగ్ అధికారుల నుండి తమ ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను (డిక్లరేషన్ సర్టిఫికేట్లు) అందుకున్నారు.అక్టోబర్ 2026 నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత, ఏకగ్రీవమైన వల్లూరు ఎంపీటీసీ వడ్డే రత్నమ్మకు రిటర్నింగ్ అధికారులు అధికారికంగా గెలుపు పత్రాలను అందజేశారు.

గౌరంపేటలో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

శంఖవరం, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి న్యూస్): శంఖవరం మండలం గౌరంపేట గ్రామంలో కూటమి పార్టీల తరఫున ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన పార్టీ ఎంపీపీ అభ్యర్థి మేడిశెట్టి సూర్యకిరణ్, తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి కంచిబోయిన వెంకటరమణ (శ్రీను)లతో కలిసి కూటమి నాయకులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ ప్రచారంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు బద్ది రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు ఈగల దేవుళ్ళ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు, నాయకులు గ్రామంలో పర్యటిస్తూ స్థానికులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంబదూరులో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి ఇబ్రహీం వలి విస్తృత ప్రచారం

మూడో సెగ్మెంట్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా.. సైకిల్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి

కంబదూరు అక్టోబర్:31(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కంబదూరు-3వ సెగ్మెంట్ టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి ఇబ్రహీం వలి శనివారం కంబదూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా ఇబ్రహీం వలి మాట్లాడుతూ.. ఎంపీటీసీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించి గెలిపిస్తే మూడో సెగ్మెంట్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

గౌరీదేవిపేటలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్ల అభ్యర్థన

ఎటపాక, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): ఎటపాక మండలం గౌరీదేవిపేట ఎంపీటీసీ పరిధిలో వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా శనివారం మండల పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలకు వాటి వివరాలను గుర్తుచేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన ప్రయోజనాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎటపాక మండల వైఎస్సార్‌సీపీ కమిటీ నాయకులు, కన్నాయిగూడెం, పిచికలపాడు ప్రాంతాలకు చెందిన ముఖ్య నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ లో మారుతున్న సమీకరణాలు

హైదరాబాద్ : రాజకీయం ఎపుడూ ఒకేలా ఉండదు. అది మారుతూ ఉంటుంది. ప్రజాభిప్రాయం నిరంతరం గతులు మార్చుకుంటుంది. 2023లో కేసీఆర్ ఓడిపోగానే ఆయన పని అయిపోయింది అని అన్న వారు ఉన్నారు. 2024 లో లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కి ఒక్క పార్లమెంట్ సీటు కూడా రాలేదు, ఆ తరువాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రెండు ఎమ్మెల్యే సీట్లకు జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ కి చేదు అనుభవాలు ఎదురయ్యాయి. కానీ అది నిజం కాదని తాజాగా ఖైరతాబాద్ లో ఒక ప్రముఖ సర్వే సంస్థ ఆర్ఆర్ నిర్వహించిన దాంట్లో తేలింది. ఇందులో విశ్లేషణలు చూస్తే కనుక బీఆర్ఎస్ దే మరోసారి తెలంగాణాలో అధికారం అన్నది తేలుతోంది. లిట్మస్ టెస్ట్ గా రేపు జరగబోయే ఖైరతాబాద్ ఉప ఎన్నికల ఫలితం ఉండబోతోంది అని ఈ సర్వే స్పష్టం చేసింది.

ఖైరతాబాద్ ఉప ఎన్నికల గురించి జనాభిప్రాయాన్ని ఆర్ ఆర్ సర్వే చాలా లోతుల్లోకి వెళ్ళి రాబట్టింది. దానిలో కేసీఆర్ పాలన గురించి జనాలను ప్రశ్నించినపుడు అత్యధిక శాతం ఆయన హయాంలో బాగుంది అని చెప్పారు. అంతే కాదు 2028 లో జరిగే ఎన్నికల్లో సీఎం ఎవరు అంటే కేసీఆర్ అని ఏకంగా 53.84 శాతం మంది ఓటేశారు. ఇక ప్రస్తుతం సీఎం గా ఉన్న రేవంత్ రెడ్డికి 20.87 శాతం మద్దతు తెలిపితే బీజేపీ ఫైర్ బ్రాండ్, కేంద్ర మంత్రి బండి సంజయ్ తదుపరి సీఎం అంటూ కేవలం 14.30 మంది చెప్పారు. మరో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డికి 4.39 శాతం లభించింది. ఈ సర్వే ప్రకారం చూస్తే కనుక అందరి కంటే చాలా దూరంలోనే కేసీఆర్ నిలిచి తెలంగాణా ప్రజల అభిమానం అందుకున్నారు అని అర్ధం అవుతోంది. అంతే కాదు కేసీఆర్ పరిపాలన ఉత్తమంగా ఉందని, అభివృద్ధి సంక్షేమం ఆయన హయాంలోనే బాగా జరిగాయని ఖైరతాబాద్ జనాలు బల్ల గుద్ది మరీ చెప్పారు. ఆర్ఆర్ సర్వే ప్రకారం చూస్తే రెండు సార్లు సీఎం గా చేసిన కేసీఆర్ కి మద్దతుగా 57.14 శాతం మంది నిలిచారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి రెండున్నరేళ్ళ పాలన బాగుందని 21.97 శాతం మంది మాత్రమే మద్దతు ఇవ్వడం విశేషం. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తాము చెప్పుకుంటున్నట్లుగా తెలంగాణాలో అభివృద్ధి సంక్షేమం పట్ల జనం అంత సంతృప్తిగా లేరు అన్నది రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఒక కీలక నియోజకవర్గం. రాజకీయంగా చైతన్యవంతమైన ఖైరతాబాద్ లో ఓటర్ల మనోభావాలు తెలియచేశాయని అంటున్నారు.

కేటీఆర్‌లో మార్పుకు కారణం ఏమిటీ

హైదరాబాద్ : గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇటీవల కాలంలో పదేపదే ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పొగుడుతున్నారు. తాజాగా తెలంగాణ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ చంద్రబాబు నాయకత్వాన్ని మరోసారి ఆకాశానికి ఎత్తేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉందని.. ఏపీ రాష్ట్రంలో కూడా ఇలానే ఉన్నప్పటికీ.. చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా పరిపాలిస్తున్న నేపథ్యంలో.. ఏపీలో కరువు అనేది కనిపించడం లేదని.. ప్రతికూల పరిస్థితులనూ తనకు అనుకూలంగా మార్చుకున్నారని.. అది చంద్రబాబు నాయకత్వానికి నిదర్శనం అని కేటీఆర్ అంటున్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా కరువు ఉందని.. కానీ తెలంగాణలో దాని తీవ్రత అధికంగా కనిపిస్తోందని.. దీనంతటికీ ప్రధాన కారణం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యమని కేటీఆర్ ఆరోపిస్తున్నారు.నీటిని సమర్థవంతంగా వాడుకోవడంలో చంద్రబాబు చాకచక్యాన్ని ప్రదర్శిస్తున్నారని.. రేవంత్ రెడ్డి నిర్లక్ష్యాన్ని చూపిస్తున్నారని.. ఏపీ రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ.. నీటి నిల్వ.. నిర్వహణ విషయంలో చంద్రబాబు సమర్థత ప్రదర్శిస్తున్నారని.. రైతులను.. ప్రజలను ఆదుకుంటున్నారని కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ.. రేవంత్ రెడ్డి మూర్ఖత్వం వల్ల.. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల.. ప్రణాళికలు లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం అవసరం లేదని.. కమిషన్ ఇస్తే సరిపోతుందని కేటీఆర్ వివరించారు. ప్రభుత్వ పనితీరు మీద రాజగోపాల్ రెడ్డి చేసిన కామెంట్లు బలమైన నిదర్శనమని కేటీఆర్ అన్నారు.కొండ సురేఖ తనకు క్షమాపణ చెప్పిన తీరుని కూడా కేటీఆర్ ప్రస్తావించారు. నిజం నిలకడగా ఉంటుందని.. మొన్న ఒక పత్రిక.. ఇప్పుడు కొండా సురేఖ క్షమాపణలు చెప్పారని వివరించారు. ఆమె ఇచ్చిన వివరణ చూడలేదని.. లేఖను పరిశీలించిన తర్వాత.. తమ న్యాయ బృందంతో చర్చించి.. తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు. రాజకీయంగా కక్ష సాధింపు చేసేందుకు.. తమపై అసత్యాలు ప్రచార చేసిన ప్రతి ఒక్కరు.. పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని కేటీఆర్ అన్నారు.కేటీఆర్ మీద ప్రభుత్వం ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో కేసు నమోదు చేసింది. దీనిపై కూడా కేటీఆర్ స్పందించారు. త్వరలోనే రేవంత్ బోనులో నిలబడక తప్పదని హెచ్చరించారు. పరిపాలన చేయడం చేతగాక ప్రతిపక్షాల మీద విమర్శలు చేస్తూ.. రేవంత్ కాలం గడుపుతున్నారని.. కరువులోన రైతులను ఆదుకోవడంలో రేవంత్ విఫలమయ్యారని.. ఇతర రాష్ట్రాల నుంచి నేర్చుకోవాల్సిన విధానాలను ఒంట పట్టించుకోవాలని సూచించారు. గతంలో చంద్రబాబును కేటీఆర్ విమర్శించారు. కెసిఆర్ కూడా విమర్శించారు. ఇప్పుడు వాస్తవం తెలుసుకొని చంద్రబాబు పరిపాలనను కొనియాడుతున్నారు. కేటీఆర్ విషయంలో సురేఖ కైతే ఏ విధంగా జ్ఞానోదయం కలిగిందో.. చంద్రబాబు విషయంలో కూడా కేటీఆర్ కు అదే విధంగా జ్ఞానోదయం కలిగిందని టిడిపి నేతలు అంటున్నారు.

కురవిలో స్కూల్ వ్యాన్ బోల్తా, 12 మంది విద్యార్థులకు గాయాలు..

కురవి : పాఠశాలకు వెళ్లేందుకు ఎంతో ఉత్సాహంగా స్కూల్ వ్యాన్ ఎక్కిన చిన్నారులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యంతో విద్యార్థులతో వెళ్తున్న వ్యాన్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో 12 మంది చిన్నారులు గాయపడ్డారు. అయితే వ్యాన్ చెరువు శిఖంలోని బూరుగు చెట్టుకు తగిలి ఆగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. లేదంటే వ్యాన్ నేరుగా చెరువులోకి దూసుకెళ్లి ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని గీతాంజలి ప్రైవేట్ పాఠశాలకు చెందిన టాటా ఏస్ వ్యాన్ శనివారం ఉదయం రేకుల తండాలో విద్యార్థులను ఎక్కించుకుంది. అనంతరం కురవి, తిరుమలాపురం గ్రామాల్లో మరికొందరు చిన్నారులను ఎక్కించుకుని నల్లెల్లకు బయలుదేరింది. ఈ క్రమంలో తిరుమలాపురం శివారులోని పెద్ద చెరువు కల్వర్టు వద్దకు రాగానే వ్యాన్ ఒక్కసారిగా అదుపుతప్పింది. రోడ్డు దిగి కల్వర్టు అంచు నుంచి కిందకు వెళ్లి చెరువు శిఖంలో బోల్తాపడింది. ఈ క్రమంలో అక్కడున్న బూరుగు చెట్టుకు వ్యాన్ తగిలి ఆగిపోయింది. వ్యాన్ చెట్టుకు తగిలి ఆగిపోవడంతో అందులోని చిన్నారులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. చెట్టు అడ్డుగా లేకుంటే వ్యాన్ నేరుగా చెరువులోకి దూసుకెళ్లేదని స్థానికులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో రేకుల తండాకు చెందిన రెండో తరగతి విద్యార్థిని దక్షిత, రామచంద్రాపురానికి చెందిన యూకేజీ విద్యార్థి వేదాంశ్, తిరుమలాపురానికి చెందిన వెల్లెను వేదాంశ్, కురవికి చెందిన కానుగంటి తన్మయి శ్రీతో పాటు మొత్తం 12 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న కురవి ఎస్సై సతీష్ పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్!: ప్రమాదం గురించి తెలియగానే పిల్లల తల్లిదండ్రులు ఘటనాస్థలికి చేరుకున్నారు. డ్రైవర్ పందిరి రాజేష్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని విద్యార్థుల తల్లిదం డ్రులు ఆరోపించారు. వాహనం నడుపుతున్న సమయంలో ఫోన్‌లో మాట్లాడుతుంటాడని డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కొందరు అతడిపై దాడికి పాల్పడటం తో డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. కాగా, వ్యాన్ డ్రైవ ర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ కూడా లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. చిన్నారులను పాఠశాలకు తీసుకెళ్లే వాహనాల విషయంలో ఇలాంటి నిర్లక్ష్యాన్ని సహించ కూడదని, సంబంధిత అధికారులు, పాఠశాల యాజమాన్యం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలను ఇళ్లకు తీసుకెళ్లారు.

జాతీయ ఐక్యతకు కృషి చేసిన మహానుభావులు వల్లభ్ భాయ్ పటేల్

నిజామాబాద్ : జాతీయ ఐక్యత కోసం కృషి చేసిన మహానుభావులు ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా శనివారం నగరంలోని వర్ని చౌరస్తాలో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 562 సంస్థాలను విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ సమగ్రత ఐక్యతకోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గుజరాత్ లో ప్రపంచంలోనే ఎత్తైన " స్టాచ్యూ ఆఫ్ యూనిటీ " పటేల్ విగ్రహాన్ని నిర్మించి ఘనమైన నివాళి అందించా రన్నారు. అలాగే నిజాం నిరంకుశ పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి పటేల్ కీలక నిర్ణయాలు తీసుకున్నా రన్నారు. ప్రధానంగా 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం హైదరాబాద్ సంస్థానంలో ఆపరేషన్ పోలో ప్రారంభించి, సెప్టెంబర్ 17న నిజాం లొంగుబాటు ప్రకటించడంతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైం దన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు కల్పే అర్చనా చిరంజీవి, జగదీష్ కులకర్ణి, మల్కాయి మహేందర్, మఠం పవన్, న్యాలం సునీత రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఇంటింటా వైఎస్సార్సీపీ అభ్యర్థుల ప్రచారం

- ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారీతో గెలిపించాలి

- ప్రజలతో.మమేకమైన జెడ్పీటీసీ అభ్యర్థి లోలుగు ధనలక్ష్మి ప్రతినిధి లోలుగు కాంతారావు , ఎంపీటీసీ అభ్యర్థి గొర్లె శ్రీనివాస్ రావు

పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్: పొందూరు మండలం కొంచాడ గ్రామంలో వైఎస్సార్సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి ప్రతినిధి లోలుగు కాంతారావు, ఎంపీటీసీ అభ్యర్థి గొర్లె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తమ అభ్యర్థులకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్భం గా లోలుగు కాంతారావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ధ్యేయ మని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ద్వారా ప్రభుత్వానికి తగిన సమాధానం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతాడ శివకుమార్, గొర్ల జమ్మినాయుడు, మాజీ సర్పంచ్ పెయ్యల అనురాధ, రామినాయుడు, తవిటి రాజు, ఎచ్చెర్ల ఈశ్వరరఘు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు అందరు టీంగా పని చేయాలి

పోలింగ్ రోజు చాలా ముఖ్యమైనది.:

జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల

పిఓలు,ఏపిఓలు,ఓపిఓలలు అందరు చిత్తశుద్ధితో బాధ్యతగా ఎన్నికలు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల పేర్కొన్నారు. శనివారం ముప్పాళ్ల లో 2 వ సాధారణ ఎన్నికలు, స్థానిక సంస్థలు ఎంపీటీసీ ,జడ్పీటీసీ ఎన్నికల పి ఓ,ఏ పి ఓలు,ఓ పి ఓ ల కు 2 వ విడత శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి ఓ లు,ఏ పి ఓలు,ఓ పి ఓ లు అందరు చిత్తశుద్ధితో ఎన్నికలు విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. బారత రాజ్యాంగ లో ఎన్నికలు స్వచ్ఛగా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలని ఉందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించడం అదృష్టం గా బావించాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు మనందరం బాధ్యతగా పని చేయాలన్నారు. ముఖ్యంగా సున్నితమైన, అతి సున్నితమైన పోలింగ్ స్టేషన్లలో సిబ్బంది నియామకం, అక్కడ నిర్వర్తించాల్సిన విధులపై స్పష్టమైన అవగాహన కల్పించారు.పోలింగ్ రోజు చాలా ముఖ్యమైందని పి ఓ ఏపీ ఓపిఓలు అందరూ సమానంగా విధులు నిర్వహించాలన్నారు పోలింగ్ కేంద్రంలో ఏమైనా గొడవలు జరిగితే కూల్ గా ఉండాలన్నారు మీకు ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఉంటే అధికారి ఎంపీడీవో తాసిల్దారు పోలీస్ సిబ్బంది అందరూ ఉంటారని మీకు ఏమైనా అవసరమైతే వెంటనే సంబంధిత అధికారికి ఫోన్ ద్వారా తెలియజేయగలరు అని తెలిపారు.

హైకోర్టు జడ్జి సిద్దిపేట జిల్లాలో పర్యటన

సిద్దిపేట : రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ శరత్ శనివారం జిల్లాలో పర్యటించి జిల్లా కేంద్రంలోనీ సంతోషిమాత ఆలయం దగ్గరలో జువెనైల్ జస్టిస్ బోర్డును ప్రారంభించారు. జిల్లా కోర్టు ఆవరణలో కోర్టు సిబ్బంది మరియు కోర్టుపనుల మీద వచ్చే ప్రజల సౌకర్యార్థం మెడికల్ డిస్పెన్సరీని ప్రారంభించి వసతులను పరిశీలించారు. అనంతరం కోర్టు భవనంలోని మూడో ఫ్లోర్ లో గల కాన్ఫరెన్స్ హాల్లో జ్యుడీషియల్ అధికారులతో జ్యుడీషియరీ రివ్యూ లో పాల్గొన్నారు. శనివారం కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకున్న అనంతరం జిల్లా కేంద్రానికి చేరుకున్న హైకోర్టు జడ్జి జస్టిస్ కె. శరత్ కు జిల్లా జడ్జి జి. సుదర్శన్, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ లు పూల బోకే అందించి స్వాగతం పలికారు. పోలీసు వారు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అదనపు జడ్జి జయప్రసాద్, జిల్లా న్యాయ సేవాసాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య, అదన్నపు డిసిపి కుషాల్కర్, బార్ అసోసియేషన్ సభ్యులు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, న్యాయశాఖ, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌లో అలసత్వం వద్దు

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న

నంద్యాల, అక్టోబర్ 31 నంద్యాల మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న కోరారు. నవంబర్ 1న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకూడదని సూచించారు.ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డు లేదా ఆధార్, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్సు, పాన్‌కార్డు తదితర ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి చూపించి ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం, ఓట్ల అభ్యర్థన నిషేధమని, ఓటర్లను వాహనాల్లో తరలించరాదని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లు, కెమెరాలను ఓటింగ్ గదిలోకి తీసుకెళ్లడం, ఓటింగ్ ప్రక్రియను చిత్రీకరించడం నిషిద్ధమన్నారు.పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు తలెత్తితే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని, సిబ్బంది విధులకు ఆటంకం కలిగించడం, గందరగోళం సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సంయమనం పాటిస్తూ స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలకు సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి, ప్రత్యేక ఉప కలెక్టర్ శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె. కళ్యాణి బాయి, ఎంఈ నాగభూషణం రెడ్డి, డీఈలు పవన్ కుమార్, రసూల్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, సీఎంఎం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి సామగ్రి అందజేత

నంద్యాల : మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నంద్యాలలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎన్నికల అధికారి సంజయ్ కుమార్ స్వయంగా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన సామగ్రి సక్రమంగా అందిందో లేదో పరిశీలించారు. విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

చిట్టీల పేరుతో మోసం.. పోలీస్ స్టేషన్ ఎదుట బాధితుల ధర్నా

ఆసిఫాబాద్, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో చిట్టీల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. చిట్టీల పేరుతో డబ్బులు చెల్లించి, తమ సొమ్ము తిరిగి అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు ఆందోళనకు దిగారు.తమకు న్యాయం చేయాలని, చిట్టీల రూపంలో చెల్లించిన డబ్బులను వెంటనే తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు.చిట్టీ నిర్వాహకులుగా పేర్కొంటున్న రంకా ప్రకాష్, రంకా కళ్యాణి, రంకా సాయి నుంచి తమకు రావాల్సిన మొత్తాలను వెంటనే ఇప్పించాలని బాధితులు కోరారు.

మాటలు తప్ప ఆచరణలేని పాలక ప్రతిపక్ష పార్టీలు

సిపిఎం ద్వారానే మండల అభివృద్ధి

దేవనకొండ మండలంలో పాలక ప్రతిపక్ష పార్టీలు మాటల తప్ప ఆచరణలో చేసింది ఏమీ లేదని ఏళ్లు గడుస్తున్నా రైతులకు సాగునీరులో చిత్తశుద్ధి చూపడం లేదని ఎన్నికలప్పుడే మాట్లాడం ఎన్నికల తర్వాత మరిచిపోవడం ఆయా పార్టీల వంతుగా మారిందని, మండల సమగ్రాభివృద్ధి సిపిఎం ద్వారానే సాధ్యమన సిపిఎం అభ్యర్థులు గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. దేవన కొండ మండలంలో జడ్పిటిసి అభ్యర్థి బోయపావనీ తెర్నేకల్లో, కోటకొండ ,ఎంపీటీసీ అభ్యర్థులు రవీంద్రబాబు కౌలుట్లయ్య స్వామిల విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ప్రచారం నిర్వహించారు ఆ పార్టీ జిల్లా నాయకులు బి వీరశేఖర్ జరిగిన కార్యక్రమంలో ఆయన తెర్నేకల్,నేలతలమరి గుండ్లకొండ గుడిమరాళ్ల బంటు పల్లి, బేతపల్లి కోటకొండ గ్రామాల్లో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 సంవత్సరాలుగా సుదీర్ఘంగా హంద్రీనీవా పెండింగ్ పనులు కొనసాగుతున్నాయని దేవనకొండ మండలానికి ఇవ్వాల్సిన 50 వేల ఎకరాల సాగునీరు ఇప్పటికీ ప్రభుత్వాల అధికారుల దయ దక్షిణ్యాల మీద ఆధారపడి ఉందని పంట కాలువ నిర్మాణం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నరనీ, తీవ్ర జయప్రయాసాల కూర్చి రైతులు విసాగునీటిని వాడుకుంటున్నా రని పేర్కొన్నారు కప్పట్రాళ్ల కరివేముల పాలకుర్తి తెర్నేకల్ మధ్య హంద్రీనీవా పెండింగ్ పనులు పూర్తి చేయడంలో పాలక ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారం పోయిన తర్వాత ఒక మాట చెబుతూ ప్రజలను మభ్యపెడుతు న్నాయని ఆయన విమర్శించారు తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి పార్టీలు నిత్యం

ప్రజలు మోసం చేసి తమ పబ్బం గడుపుకుంటు న్నాయని ఎన్నికల్లో గెలవడం పదవిని తమ స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం పరిపాటిగా మారిందని పేర్కొన్నారు కూటమి ప్రభుత్వం అన్ని హామీలు అమలు చేస్తామని చెప్తున్నా రని ఇది ప్రజలను మోసం చేయడం దగా చేయడమే అని పేర్కొన్నారు ఎంతమంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారో చెప్పాలని, మహిళలకు ఆర్థిక సాయం ఏ మేరకు చేశారో చెప్పాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమైందని, విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు, పొదుపు మహిళలకు ఇవ్వాల్సిన మొత్తాన్ని ప్రభుత్వాలు వాడుకుంటున్నాయని పేర్కొన్నారు గాలిలో కోటలు కడుతూ ఆచరణలో ప్రజలకు నామాలు పెడుతున్నారని విమర్శించారు ఇప్పటికైనా ప్రజల బాధలు కష్టాలు తెలుసుకొని పెరుగుతున్న ధరలు అరికట్టాలని రైతుల గిట్టుబాటు ధర ,సాగునీరు ఇవ్వాలని మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తుగ్గలి పార్టీ మండల కార్యదర్శి శ్రీ రాములు పత్తికొండ పార్టీ మండల నాయకులు దస్తగిరి రంగస్వామి పార్టీ నాయకులు బజారి కెపి రాముడు మహబూబ్బాషా అశోక్ ,సూరి,యూసుఫ్ భాష పాండురంగడు గాజుల శ్రీనివాసులు దొడ్డప్ప సుధాకర్ పరమేష్ లోకయ్య లింగన్న రవీంద్రబాబు ఆయా గ్రామాల ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు

టీడీపీ ఒప్పుకున్నాకే బీజేపీ బీఫామ్ తెచ్చుకున్నాం

కుక్కునూరు,ప్రజా జ్యోతి,అక్టోబర్ 31 : భారతీయ జనతాపార్టీ ఏలూరు జిల్లా ఆదేశాల తో కుక్కునూరు బీజేపీ మండల అధ్యక్షుడు కుంజా వెంకట నర్సయ అద్వర్యం లో ఆ పార్టీ ముఖ్య నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు కుంజా వెంకట నర్సయ్య మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కూటమి పొత్తులో భాగంగా కుక్కునూరు బీజేపీ కు ఒక ఎంపిటిసి సీటు కూడా ఇవ్వకుండానే తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాల్లో నామినేషన్ వేసిందని,మేము మా పార్టీ ఆదేశాలతో మాధవరం,గణపవరం స్థానాల్లో నామినేషన్ వేశామని అన్నారు.పొత్తులో భాగంగా మా పార్టీ అధిష్టానం టిడిపి నేతలతో మాట్లాడి,టిడిపి నేతలు ఒప్పుకున్నాకనే మాకు మాధవరం లో బీజేపీ బీఫామ్ మా అధిష్టానం ఇచ్చారని తెలిపారు.టీడీపి వాళు ్ళ బీజేపీ కంటే ముందే నామినేషన్ వేసినప్పటికి,టిడిపి వాళ్లకు తెలియకుండా కానీ,వాళ్ళ అనుమతి లేకుండా మేము బీఫామ్ తెచ్చుకోలేదని తెలిపారు.సీటు ఇచ్చినట్టే ఇచ్చి మళ్ళీ టీడీపీ కూడా బీఫామ్ ఇవ్వటం కూటమి పొత్తు ధర్మాన్ని తెలుగుదేశం పార్టీ పాటించలేదని కె.వి.ఎన్ దొర అన్నారు.గుణపవరం స్థానంలో జనసేన నుంచి రెండు నామినేషన్ లు వేయగా అందులో కూడా జనసేన కు సీటు లేకుండా చేసే క్రమంలో

జనసేన అభ్యర్థి కు టీడీపీ బీఫామ్ ఇవ్వటంతో రిటర్నింగ్ అధికారులు తిరస్కరించిన విషయం తెలిసిందే అని గుర్తు చేశారు.ఇప్పుడు అక్కడ ఇండిపెండెంట్ జనసేన,బీఫామ్ జనసేన రెండు పోటీలో ఉన్నాయని అన్నారు.దీనివల్ల కూటమి కు బలం తగ్గే అవకాశం ఉందని అన్నారు.టీడీపీ నేతలు ఇచ్చిన ప్రకటన లో కుక్కునూరురులో మొత్తం పది స్థానాలకు టీడీపీ తొమ్మిది స్థానాల్లో పోటీచేస్తుందని ఇచ్చారు.అందులో ఒకటి జనసేన కు ఇస్తే,మరొకటి బీజేపీకు ఇస్తే తొమ్మిది స్థానాలు ఎలా అవుతాయని ప్రశ్నించారు.జనసేన కు కూడా ఇవ్వకూడదనే ఉద్దేశ్యంతో జనసేన అభ్యర్థికు టీడీపీ బీఫామ్ తెచ్చి తెలుగుదేశం విఫలమైందని అన్నారు.కావాలనే అన్నీ స్థానాలకు టీడీపీ బీఫామ్ ఇచ్చారని అన్నారు.తెలుగుదేశం ప్రచార వాహనాలకు ఎక్కడా కూడా బీజేపీ జెండా కట్టలేదని సున్నితంగా మాట్లాడారు.గణపవరం స్థానంలో కూడా టీడీపీ నాయకులకు చెప్పే మేము నామినేషన్ విత్ డ్రా చేసుకున్నామని గుర్తు చేశారు.మేము కుటమిలో భాగస్వామిగా బీజేపీ ఎక్కడా కూడా పొత్తు ధర్మాన్ని విస్మరించలేదని తెలిపారు.మండలంలో నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి మోడీ ప్రభుత్వం మాత్రమే ఇస్తుందని,రాబోవు ప్యాకేజి కూడా బీజేపీ ప్రభుత్వం మాత్రమే ఇస్తుందని,ఉచిత బియ్యం,సోలార్ తో పాటు ఆఖరికి తల్లికి వందనంలో కూడా కేంద్రం వాటా ఉందని గుర్తు చేశారు.ఈ సమావేశంలో అధ్యక్షులు వెంకట నర్సయ్య, ఉపాధ్యక్షులు కృషార్జున రావు,జిల్లా ధార్మిక కో కన్వీనర్ లక్ష్మణచారి,ప్రధాన కార్యదర్శి బాల మణికంఠ, ఉపాధ్యక్షులు వాడపల్లి లక్ష్మణచార్యులు,మాజీ అధ్యక్షులు తూము వెంకన్న, నాయకులు గుత్తా మోహన్ రావు,లక్ష్మణ్ రావు,బాలక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు

ఏఐటీయూసీ

రాయచోటిలో ఘనంగా ఏఐటీయూసీ 107వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

రాయచోటి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న ఏఐటీయూసీ 107వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను రాయచోటిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 1920 అక్టోబర్ 31న బ్రిటిష్ పాలన కొనసాగుతున్న సమయంలో లాలా లజపతిరాయ్, బాలగంగాధర తిలక్, జవహర్‌లాల్ నెహ్రూ, రాజేంద్రప్రసాద్, ఎస్.ఏ. డాంగే తదితర నాయకుల భాగస్వామ్యంతో స్థాపించబడిందన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలోనూ ఏఐటీయూసీ ప్రముఖ పాత్ర పోషించిందని గుర్తుచేశారు.నాటి నుంచి నేటి వరకు నిస్వార్థంగా కార్మికుల పక్షాన నిలబడి, సంఘటిత, అసంఘటిత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తోందన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.31,000 చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నేలపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. 107 సంవత్సరాల చరిత్ర కలిగిన కార్మిక సంఘం స్ఫూర్తితో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు విధానాలను రద్దు చేసి కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కేశవరావు, హరి తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

కనీస వేతనం రూ.31 వేలు అమలు చేయాలి

ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మికుల హక్కుల కోసం పోరాటం

మదనపల్లి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మదనపల్లె మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం రూ.31,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేసి పర్మినెంట్ చేయాలని, చిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని, కార్మికుల శ్రమకు తగిన వేతనాలు, హక్కులు కల్పించాలని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను ప్రభుత్వాలు విడనాడి, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.107 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న ఏఐటీయూసీ ఉద్యమ స్ఫూర్తితో కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని సాంబశివ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్,పట్టణ కార్యదర్శి తిరుమల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు మస్తాన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దేవా, ఇంద్రాణి, జానకి రాధా, నర్సింహులు,కదిరెప్ప తదితరులు పాల్గొన్నారు

రాప్తాడు ఘటన పునరావృతం కాకుండా బాలికల వసతి గృహాల వద్ద పటిష్ట భద్రత కల్పించాలి

ప్రతి పాఠశాల, కళాశాల వసతి గృహం వద్ద సీసీ కెమెరాలు, వాచ్‌మెన్ ఏర్పాటు చేయాలి

సిపిఐ డిమాండ్

రాయచోటి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి రాష్ట్రవ్యాప్తంగా బాలికల పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాల్ల శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఈరోజు రాప్తాడులో జరిగిన ఘటన భవిష్యత్తులో మరెక్కడా పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరింది. బాలికల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి పాఠశాల, కళాశాల మరియు బాలికల వసతి గృహాల ఆవరణలో, ముఖ్యంగా ప్రధాన గేటు ప్రవేశ ద్వారం వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.ప్రతి వసతి గృహం ప్రధాన గేటు వద్ద వాచ్‌మెన్‌ను నియమించి, లోపలికి వచ్చే ప్రతి వ్యక్తి పేరు, చిరునామా, ఫోన్ నంబర్, వచ్చిన కారణం వంటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలి. అనుమతి లేకుండా బయటి వ్యక్తులు ప్రవేశించకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలి. రాత్రి వేళల్లో ప్రత్యేక భద్రతా సిబ్బందిని నియమించి, సీసీ కెమెరాల పనితీరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి.రాప్తాడు ఘటనకు పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని సిపిఐ డిమాండ్ చేసింది. బాధితులకు న్యాయం చేయడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక భద్రతా విధానాన్ని రూపొందించాలి.బాలికల భద్రతను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, విద్యార్థినులు భయంలేకుండా చదువుకునే వాతావరణాన్ని కల్పించాలని సిపిఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చుక్క జగన్ బాబు, పట్టణ నాయకులు పసల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

ప్రచారంలో దూకుడు పెంచిన స్వాతంత్ర్య అభ్యర్థి

-తనను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటాను-

- -ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తానని హామీ-

బుట్టాయగూడెం అక్టోబర్ 31:-(ప్రజాజ్యోతి):-మండలంలోని త్వరలో జరగనున్న 15 ఎంపిటిసి ఎన్నికల్లో భాగంగా లక్ష్మణుడుగూడెం ఎంపిటిసి పరిధిలో స్వతంత్ర అభ్యర్థి మ్రి రమేష్ ప్రచారంలో దూసుకుపోతున్నారు.ప్రధాన పార్టీల అభ్యర్థులతో పోటీపడుతూ గడపగడపకు తిరుగుతూ అందరినీ పలకరించుకుంటూ స్వతంత్ర అభ్యర్థి మ్రి రమేష్ ప్రచారంలో దూకుడు పెంచారు.ఈ సంధర్భంగా స్వాతంత్ర్య అభ్యర్థి మ్రి రమేష్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటానన్నారు.ప్రజా సమస్యలపై తనకు అవగాహన ఉందన్నారు.ప్రజా సేవ చేయడానికే ఎంపిటిసి గా పోటీ చేయడం జరిగిందన్నారు.ప్రజా సేవే పరమావధిగా పనిచేస్తానన్నారు.లక్ష్మడుగూడెం ఎంపిటిసి పరిధిలో ప్రతీ ప్రజా సమస్యలను పరిష్కరించేందుక పోరాటానికైనా సిద్ధపడతానని అన్నారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే వారి నమ్మకాన్ని వమ్ము చేయనని,న్యాయంగా ప్రజాసేవ చేస్తానని హామీ ఇచ్చారు మండలంలోని అందరూ చూపు ఈ స్వతంత్ర అభ్యర్థి పైనే ఉంది. లక్ష్మణుడు గూడెం ఎంపిటిసి పరిధిలోని గ్రామాలలోని ఓటర్లు కూడా మ్రి రమేష్ కు మద్దతు తెలుపు తూ చాలామంది ఉత్సాహపరుస్తున్నారు.మ్రి రమేష్ గెలుపు పై పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.యువకుడైన రమేష్ నాయకత్వం పై చాలా మంది నమ్మకం కలిగి ఉన్నారు. పార్టీలకు అతీతంగా తన సేవ ఉంటుందని మరొకసారి మ్రి రమేష్ స్పష్టం చేశారు.

'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ ట్రైలర్ అప్‌డేట్.. వచ్చేస్తోన్న మ్యాడ్ గ్యాంగ్!

టాలీవుడ్ యువతను ఊపేసిన కల్ట్ హిట్ సినిమా ఈ నగరానికి ఏమైందికి సీక్వెల్‌గా వస్తున్న చిత్రం 'ఈఎన్ఈ రీపీట్' టాలెండ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా.. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్‌ను ప్రకటించి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5:00 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రంలో విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, శ్రీకాంత్ మగంటి, వెంకటేష్ కాకుమాను తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. కాగా, ఈ పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్ సినిమా నవంబర్ 19, 2026 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ట్రైలర్‌తో సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

మ్యూజిక్ డైరెక్టర్‌పై క్లారిటీ.. అనిరుధ్, జీవీ ప్రకాష్‌లకు నో ఛాన్స్, బాలయ్య సినిమా అప్‌డేట్ ఇదే!

నందమూరి నటసింహం బాలకృష్ణ, దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రం చీదీఖ 112పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలయ్య మాస్ ఇమేజ్‌కు కొరటాల శివ మార్క్ కథనం తోడైతే థియేటర్లలో అభిమానులకు పండగే అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పూజా కార్యక్రమాలతో ఈ సినిమాను ఘనంగా ప్రారంభించారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన సంగీత దర్శకుడి ఎంపికపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. చీదీఖ 112కు సంగీతం అందించబోయే దర్శకుడు ఎవరనే విషయంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తొలుత తమిళ స్టార్ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఈ ప్రాజెక్ట్‌కు పనిచేయబోతున్నారని ప్రచారం జరిగింది. అయితే ఆయన వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆ తర్వాత అనిరుధ్ స్థానంలో మరో ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్‌ను తీసుకున్నారంటూ వార్తలు వచ్చాయి. దీంతో బాలయ్య సినిమాకు జీవీ ప్రకాష్ సంగీతం అందించబోతున్నారని అభిమానులు భావించారు. ఈ వార్తలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో మ్యూజిక్ డైరెక్టర్ ఎంపికపై ఆసక్తి మరింత పెరిగింది. సంగీత దర్శకుడి ఎంపికపై వస్తున్న వరుస ప్రచారాలకు చిత్ర బృందం తాజాగా స్పందించింది. అనిరుధ్ రవిచందర్, జీవీ ప్రకాష్ కుమార్‌లలో ఎవరినీ ఇప్పటివరకు అధికారికంగా ఖరారు చేయలేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం పలువురు సంగీత దర్శకులతో చర్చలు జరుగుతున్నప్పటికీ తుది నిర్ణయం తీసుకోలేదని

పా. రంజిత్ 'వేట్టువం' రిలీజ్ డేట్ ఫిక్స్.. సంక్రాంతి 2027 బరిలో భారీ యాక్షన్ ఎపిక్!

సరికొత్త కథాంశాలతో సినిమాలను తెరకెక్కిస్తూ టాలీవుడ్, కోలీవుడ్‌లలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ తెరకెక్కిస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ ప్రాజెక్ట్ 'వేట్టువం' విడుదలకు సంబంధించిన అఫిషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు మేకర్స్ ముహూర్తం ఫిక్స్ చేశారు. ప్రతిష్టాత్మకమైన సంక్రాంతి 2027 కానుకగా వచ్చే ఏడాది జనవరిలో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ అండ్ టీజర్ ఇప్పటికే సోషల్ మీడియాలో భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇది ఒక ఇంటెన్స్ పోస్ట్-అపోకలిప్టిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కుతోంది. హాలీవుడ్ కల్ట్ క్లాసిక్ మూవీ 'మ్యాడ్ మాక్స్: ఫ్యూరీ రోడ్' తరహా వైబ్స్ మరియు ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఉండబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. భూమి విధ్వంసం, కార్పొరేట్ సిండికేట్లు మరియు ప్రాచీన సంస్కృతికి మధ్య జరిగే పోరాట నేపథ్యంలో ఈ కథ సాగనుంది. ఈ చిత్రంలో టాలెంటెడ్ హీరో ఆర్య హీరోగా నటిస్తుండగా, శోభిత ధూళిపాళ వి.ఆర్. దినేష్ రవి కీలక పాత్రలు పోషిస్తున్నారు. వీరితో పాటు కలైయరసన్, గురు సోమసుందరం, జాన్ విజయ్, షాబీర్ తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. నీలం ప్రొడక్షన్స్ మరియు లెర్న్ అండ్ టీచ్ ప్రొడక్షన్ సంస్థలు సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి అదిరిపోయే మ్యూజిక్ అందిస్తున్నారు.

రామ్ చరణ్ - సుకుమార్ సినిమా ప్రారంభోత్సవానికి వేళాయె.. ఆసక్తికర పోస్ట్ పెట్టిన దర్శకుడి భార్య!

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో తెరకెక్కనున్న భారీ చిత్రం కోసం మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'రంగస్థలం' వంటి సంచలన విజయం తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం బయటకు వచ్చింది. రేపు ఈ చిత్రం ఘనంగా ప్రారంభం కానుండగా, అంతకంటే ముందే సుకుమార్ భార్య తబితా సుకుమార్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచింది.తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తబితా సుకుమార్ ఈ సినిమా గురించి భావోద్వేగపూరితంగా స్పందించారు. సుకుమార్ భార్యగా ఈ ప్రాజెక్ట్ తనకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సినిమా రచన కోసం సుకుమార్ ఎంత కష్టపడ్డారో, ఎన్ని గంటలు శ్రమించారో తనకు తెలుసని తెలిపారు. ఆయన పెట్టిన కష్టం, అభిరుచి, అంకితభావం ఇప్పుడు తెరపైకి రాబోతుండటం ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోందని ఆమె వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుకుమార్ ఎంతో సమయం కేటాయించి కథపై పనిచేశారని తబితా తన పోస్ట్‌లో వివరించారు. ఆయన రచనలో చూపించిన శ్రమ, పట్టుదల తనకు తెలుసని చెబుతూ.. ఆ కష్టం ఒక రూపం దాల్చడం చూడటం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అంతేకాదు, ఎంతో అభిమానాన్ని సంపాదించుకున్న రామ్ చరణ్ -- సుకుమార్ కలయిక రెండోసారి ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయని తెలిపారు. తబితా పెట్టిన ఈ పోస్ట్ మెగా అభిమానులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా సుకుమార్ కథ కోసం ఇంతగా కష్టపడ్డారనే విషయం అభిమానుల్లో సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి రకరకాల వార్తలు ప్రచారంలో ఉండగా, తాజాగా దర్శకుడి భార్య చేసిన వ్యాఖ్యలు కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. ఈ సినిమా ప్రారంభోత్సవం రేపు ఘనంగా జరగనుంది. ఈ వేడుకతో ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా సినిమా ఏ తరహా కథతో తెరకెక్కనుంది? ఇందులో రామ్ చరణ్ పాత్ర ఎలా ఉండబోతోంది? అనే ప్రశ్నలకు కొంత స్పష్టత రావచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. 'రంగస్థలం'లో రామ్ చరణ్‌ను పూర్తిగా భిన్నమైన పాత్రలో చూపించి సుకుమార్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ జతకట్టడంతో ఈసారి ఎలాంటి కథను ఎంచుకున్నారనే ఆసక్తి నెలకొంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు రేపటి వేడుకలో వెల్లడయ్యే అవకాశముంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,